
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 02, జనవరి 2026 | 16 పేజీలు



# యూరియా కొరత.. తీరేనా..!

- జిల్లాలో ప్రారంభం అయిన యాసంగి సాగు
- యాసంగిలో 97,570 ఎకరాల్లో వరి సాగు
- జిల్లాలో యాసంగి పంటకు 16,866 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం
- జిల్లాలో అందుబాటులో ఉన్నది 2,500 మెట్రిక్ టన్నులే

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, జనవరి 1:** యాసంగికి సన్నద్ధం అవుతున్న రైతన్నలను యూరియా సక్రమంగా దొరుకుతుందా అనే ప్రశ్న వేధిస్తోంది. ఖరీఫ్ సీజనల్ యూరియా కోసం పడ్డ ఇబ్బందులను రైతులు ఇంకా మరిచిపోలేదు. గంటల తరబడి లైన్లో నిలబడిన ఒక బస్తా కుడా దొరకని పరిస్థితులను ఎదుర్కోన్న రైతులకు యాసంగిలో అటువంటి పరిస్థితులే ఎదురుకానున్నాయనే సందేహాల నడుమ రైతులు యాసంగి సాగుకు సన్నద్ధం అవుతున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో యాసంగి సాగులో రైతులు రికార్డు స్థాయిలో 97,570 ఎకరాల్లో వరి పంట సాగు చేస్తున్నారు. యాసంగిలో రైతులకు సరఫరా చేసేందుకు 16,866 మెట్రిక్‌టన్నుల యూరియా అవసరం కాగా ప్రస్తుతం జిల్లాలో 2,500 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు మాత్రమే ఉన్నట్లు సమాచారం.

### ప్రారంభం అయిన యాసంగి సాగు

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో యాసంగి పంటలో రైతులు వరిని రికార్డు స్థాయిలో సాగుచేస్తున్నారు. 97,570 ఎకరాల్లో రైతన్నలు వరిసాగు చేస్తున్నట్లు వ్యవసాయశాఖ అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ఇప్పటికే జిల్లాలో వరినాట్లు ప్రారంభం అయ్యి మూమ్మరంగా సాగుతున్నాయి. ఖరీఫ్‌లో సాగుచేసినట్లే రైతులు వరిలో సన్నాలకే ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చారు. రైతులు సాగుచేస్తున్న



2 లో..





2 లో..

# ఒకరు ఇసుక .. మరొకరు వసూళ్ళ.. మాఫియా

**పోన్ పే కోడుతారా.. క్యాష్ ఇస్తారా మీ ఇష్టం**

- పైసలు ఇవ్వకుంటే కేసులు పెడుతారంటూ బహిరంగ ప్రకటన
- భయబ్రాంతులకు గురి చేస్తున్న కాంగ్రెస్ లీడర్ వాయిస్ రికార్డు
- ఇంతకీ కేసులు పెట్టేది పోలీసులా? కాంగ్రెస్ లీడర్లా..
- నెలకు 15 నుండి 20లక్షల వరకు ముట్టేది ఎవరికి..?
- ఎమ్మెల్యే కొడుకుకు సంబంధం లేదంటు పోస్టుల్లో మర్మంఏంటి..?

వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త

తాడి తన్నేవాడుంటే వాడి తల తన్నే వాడు ఉంటాడనే సామెతకు తగ్గట్టుగా వర్ధన్నపేటలో ఇసుక దందా వ్యవహారం సాగుతుంది. వాగులు వంకలు, పంట పోలాలను తోడెస్తు ఊర్లకు ఊర్లను ముంచుతున్న ఇసుక దొంగలపై కాంగ్రెస్ లీడర్ల కన్ను పడి కాసుల కోసం కన్నెర్ర చేస్తున్నారు. ఇసుక మాఫీయా యజమానులను రెండు వేలు ఇవ్వాలంటూ హుకుం జారీ చేశాడు. పోన్ పే కొడుతారా.. క్యాష్ ఇస్తారా..అంటూ కాంగ్రెస్ లీడర్ వాయిస్ రికార్డుతో వర్ధన్నపేట నియోజకవర్గం సోషల్ మీడియా లో చేసిన పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. పైసలు ఇవ్వకుంటే వారిపై కేసులు పెడుతారంటు



16 లో..

# అభివృద్ధిలో జిల్లాను ఆదర్శంగా నిలుపుదాం

- -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- -పూల బోకేలు వద్దు.. పుస్తకాలే ముద్దు...
- -ఆదర్శంగా నిలిచిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జిల్లా అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలంటే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారులు, నాలుగో తరగతి సిబ్బంది, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అధికారి స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని ఆయన స్పష్టం చేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షల సందర్భంగా బొకేలు, పుష్పగుచ్చాలకన్నా

# యూరియా కొరత తీరేనా....!

**(మొదటి పేజీ తరువాయి..)**

97,570 ఎకరాల్లో 90శాతం వరకు సన్నాలనే వేస్తున్నట్లు వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. సన్నాలకు క్వింటాలకు రూ.500చోప్పున ప్రభుత్వం బోనస్ ఇస్తున్నందున రైతన్నల సాగుకే సన్నాలవైపే చూస్తున్నారు. వరితో పాటు మొక్కజోన్న, శనిగ, వేరుశనిగ, మినుములు, పొద్దుతిరుగుడు, మినుములు వంటి పంటలను రైతులు యాసంగిలో సాగుచేస్తున్నారు.

### యాసంగికి 16,866 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం

రైతులు యాసంగిలో పెద్దయెత్తున పంటలు సాగుచేస్తున్న క్రమంలో అదే స్థాయిలో ఎరువుల అవసరం కుడా ఉంది. జిల్లాలో 20.20, డిఏపి ఎరువులు సరిపడ ఉన్నప్పడికి యూరియా కోరత మాత్రం బాగానే ఉంది. యాసంగి పంటల సాగు 16,866 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంది. అదే విధంగా డిఏపి 6,887 మెట్రిక్‌టన్నులు, పోటాష్ 4,688 మెట్రిక్ టన్నుల అవసరం రైతులకు ఉంది. అయితే యూరియా నిల్వలు మాత్రం అంతంత మాత్రంగానే ఉండటం రైతులను కలవరపాటుకు గురిచేస్తోంది. డిఏపి, పోటాష్ నిల్వలు సరిపడ ఉన్నప్పడికి యూరియాపైనే రైతులు బెంగపెట్టుకున్నారు.

### క్యూలైన్లలో నిలబడక తప్పాదా

పంటలు పండేందుకు యూరియా తప్పనిసారి కావడంతో చాలా ఏండ్ల నుంచి రైతన్నలు యూరియాను పంటలకు విరివిగా వేస్తునే ఉన్నారు. అయితే గత ఖరీఫ్‌లో యూరియా ముఖచిత్రం మారిపోవడం కోరతలో సంక్షోభం తలెత్తడంతో రైతులకు యూరియా కష్టాలు మొదలు అయ్యాయి. ఎప్పుడులేనంతగా రైతులు యూరియా కోసం గంటల తరబడి క్యూలైన్లల్లో నిలబడిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఖరీఫ్‌తోనే యూరియా కష్టాలు ముగిస్తాయనుకున్న రైతులకు యాసంగిలో కుడా తిప్పలు తప్పేలా కనబడటం లేదు. యాసంగిలో జిల్లాలో సాగుచేస్తున్న పంటలకు 16,866 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ప్రస్తుతానికి జిల్లాలో 2,500 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే అందుబాటులో ఉండటం తీవ్రతకు అద్దం పడుతుంది. జిల్లాలో 393 సెల్స్ పాయింట్స్ ఏర్పాటుచేసినప్పడికి సరిపడ యూరియా సరఫరాలో లేకపోతే సెల్స్‌పాయింట్స్ ఉపయోగం ఏంటానే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మరోవైపు ప్రభుత్వం యూరియా సరఫరాలో రైతుల ఇబ్బందులు పరిష్కరించేందుకు అందుబాటులోకి తెచ్చిన ప్రత్యేకయాప్ మరో 10,15 రోజుల్లో జిల్లాలో వినియోగంలోకి రానుంది. సరిపడ యూరియా సరఫరా చేయకుండా ఎన్ని యాప్‌లను తెచ్చి ఏమి ఉపయోగం అనే విమర్శలు ఉన్న నేపథ్యంలో జిల్లాలో యాప్ వినియోగంలోకి వచ్చే ముందే యూరియా కోరతను నివారించాలని రైతులు ప్రభుత్వంను కోరుతన్నారు.

### రైతులకు సరిపడ యూరియా ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం

**గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే, భూపాలపల్లి**

రైతులకు సరిపడ యూరియా ఇవ్వలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండటం సిగ్గుచేటు. మా ప్రభుత్వంలో ఏనాడు రైతులు యూరియా కోసం రోడ్డెక్కిన సంధర్భాలు లేవు. యూరియా కోరతను నివారించకుండా యాప్‌ల పేరిట ప్రభుత్వం కాలయాపన చేస్తుంది. యాసంగిలో రైతులను ఇబ్బందుల పలు చేస్తే బీఆర్ఎస్ పార్టీ తరుపున రైతుల పక్షాన పోరాటం చేస్తాం.

# ఒకరు ఇసుక .. మరొకరు వసూళ్ళ మాఫియా

**(మొదటి పేజీ తరువాయి..)**

భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇసుక మాఫీయా యజమానులపై కేసులు పెట్టేది కాంగ్రెస్ పార్టీ లీడర్లా లేక పోలీసులా అనే ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. ఇసుకాసురుల నుండి నెలనెలా 15 నుండి 20 లక్షలు ఎవరికి చేరుతుందనే అనుమానాలు చక్కర్లు కొడుతున్నాయి. ఇసుక దందా వసూళ్ళతో ఎమ్మెల్యే కొడుకు ఏలాంటి సంబంధం లేదంటూ సొంత పార్టీ లీడర్లు పోస్టులు పెట్టడంతో కొత్తగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వసూళ్ళ దందా ఎటు వైపు మల్లుతుందనేది మరో అనుమానానికి దారితీస్తుంది.ఇసుక దందా.. కాంగ్రెస్ కన్ను..వర్ధన్నపేటలో అడ్డు అదుపు లేకుండా ఇసుక మాఫియా రెచ్చిపోయి దందా సాగిస్తున్నారు. అదే అదునుగా భావించిన కాంగ్రెస్ లీడర్ ఒక ఇసుక ట్రాక్టర్ కు 2000 చొప్పున డబ్బులు ఇవ్వాలంటూ, లేకుంటే కేసులు పెడుతారంటూ సోషల్ మీడియా వేదికగా ట్రాక్టర్ యజమానులకు వాయిస్ రికార్డులు పంపి మరి వసూలు చేస్తున్నాడు. గత మూడు నెలల నుండి ఇసుక ట్రాక్టర్ల యజమానులు డబ్బులు ఇవ్వక పోవడంతో కాంగ్రెస్ లీడర్ అనే వ్యక్తి వాట్సప్ గ్రూపుల్లో వాయిస్ రికార్డు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. పైసలు పంపండి లేకుంటే వాళ్లు ఊరుకోరు మీ పైన కేసులు పెట్టి ట్రాక్టర్ ను లోపడ పెడుతారని వార్నింగ్ ఇస్తున్నారు. మళ్లీ నన్ను బద్నాము చేయవద్దు అంటూ వాయిస్ రికార్డుతో హెచ్చరికలు చేయడం అసలు దొంగ ఎవరో చెప్పకనే చెబుతున్నట్లుగా అర్థం అవుతుంది. ఫోన్ పే కొడతారా.. క్యాష్ తెస్తారా..మీ ఇష్టం పైసలు పంపకుంటే తప్పకుండా ట్రాక్టర్ మీద కేసులు అవుతాయని మళ్ళీ నా దగ్గరకు వచ్చి బండి ఆపిండ్లు ఇడుపించు మని రావొద్దని వాయిస్ రికార్డు పెట్టి మరి భయభ్రాంతులకు గురి చేయడం తో పలువురు నోరెల్లపెట్టారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రధాన వాగుల నుండి దాదాపు ఎనిమిది వందల ట్రాక్టర్లు అనాధికారికంగా ఇసుక దందా కొనసాగుతోంది. ట్రాక్టర్ కు రెండు వేలు చొప్పున పదహారు నుంచి పద్దేనమిది లక్షల రూపాయలు వరకు వసూలు చేస్తున్నారు. కాంగ్రెస్ లీడర్ వాయిస్ రికార్డుతో రెండు వేల దందా ఎంత పెద్ద మొత్తంలో డబ్బు వసూళ్ళు సాగుతున్నాయో చర్చ కు దారి తీసింది. ఇన్ని లక్షల దందా వెనుక బలమైన కాంగ్రెస్ లీడర్ ఎవరున్నారని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నెలనెలా ఇసుక ట్రాక్టర్ల పై కాంగ్రెస్ లీడర్ చేస్తున్న వసూళ్ళు వర్ధన్నపేట ఎమ్మెల్యే కు తెలువకుండానే సాగుతుందా అనే వాదనలు వినిపిస్తున్నాయి. పోలీసులే లీడర్ లను అడ్డు పెట్టుకుని ఇలాంటి వ్యవహారాలకు ఆజ్యం పోస్తున్నారనేది మరో ప్రశ్న లేకపోలేదు. ఎందుకంటే ట్రాక్టర్ మాఫీయా యజమానులు, డబ్బులు ఇవ్వకుంటే కేసులు పెట్టేది కాంగ్రెస్ లీడర్ల లేక పోలీసుల అనే అనుమానం వర్ధన్నపేటలో గత రెండు రోజులుగా చర్చ సాగుతోంది.ఇసుక మాములు పై ఎమ్మెల్యే కొడుకు..!వర్ధన్నపేటలో గత కొన్ని ఏండ్లుగా సాగుతున్న ఇసుక దందా మళ్ళీ తెరపైకి వచ్చింది.

ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ పార్టీ లీడర్లు, పోలీసులు కనుసన్నల్లో సాగిన దందా గత రెండు రోజుల క్రితం మాములు కోసం కాంగ్రేస్ లీడర్ సోషల్ మీడియాలో పెట్టిన వాయిస్ రికార్డుతో ఏకంగా ఎమ్మెల్యే కొడుకు మెడకు చుట్టుకుంది. దీనితో ఇసుక ట్రాక్టర్లపై వసూళ్ళకు ఎమ్మెల్యే కొడుకు ఏలాంటి సంబంధం లేదని కావాలనే కొంత మంది పని గట్టు కొని ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారని వర్ధన్నపేట కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. ఆరోపణల్లో నిజం లేదని, సాక్ష్యాలు ఉంటే బయట పెట్టాలని సొంత పార్టీ నాయకులు పోస్టులు పెట్టడం కొస మెరుపు. అది అలా ఉంటే ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు దండుకుంటుంది ఎవరు.మాముల్లు పంపకుంటే కేసులు పెట్టేది ఎవరు. పోలీసుల, కాంగ్రెస్ లీడర్లు ఒక వేళ ఎమ్మెల్యే కొడుకు సంబంధం ఉందా..! ఏది ఏమైనా అధికారులు విచారణ జరిపి ఇసుక దోపిడి, వసూళ్ళ దందాపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలస్యం అయితే ఏ మలుపు తీరుగుతుందో అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## నూతన సంవత్సరపు వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం జనవరి 01, ప్రభాతవార్త :**

నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. రెవెన్యూ సంఘం, ఇతర అధికారుల ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి టి.ఎన్.జి.ఓ., టి.జి.ఓ., తహసిల్దార్ సంఘం, పంచాయతీ కార్యదర్శుల సంఘాలకు చెందిన సంఘాల క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపడానికి వచ్చిన వివిధ వర్గాలకు చెందిన అధికారులు, సిబ్బంది నుంచి కలెక్టర్ కేవలం నోట్ బుక్స్, పెన్స్, చదువుకునే పిల్లలకు అవసరమయ్యే స్టేషనరీ వస్తువులు మాత్రమే తీసుకున్నారు. ఖమ్మం బాల సదనంకు చెందిన పిల్లలు, ఎస్సి, బీసీ, మైనారిటీ గురుకులాల పిల్లలు జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలు సొంతంగా తయారు చేసిన గ్రీటింగ్ కార్డులను కలెక్టర్ పరిశీలించి వారిని అభినందించారు.

అదనపు కలెక్టర్లు, డిఆర్ఓ, చాంబర్ ఆఫ్ కామర్స్ కమీటీ, బ్రహ్మకుమారీలు, జూబ్లీ క్లబ్ కమిటీ, రైస్ మిల్స్ అసోసియేషన్, పోలీస్ శాఖ, ఉన్నతాధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# టీజీ టెట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163బిఎన్ఎస్ఎస్ అమలు

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

జనవరి 3 నుండి జనవరి 20 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని పరీక్ష కేంద్రాలలో నిర్వహించే టీజీ టెట్‌పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 7:30 గంటల నుండి సాయంత్రం 6:00 వరకు సెక్షన్ 163 తీవిళీళీ యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# మణుగూరులో రోడ్డు భద్రత మాసోత్సవాలు

**మణుగూరు, ప్రభాతవార్త జనవరి 01 :**




మణుగూరు డిపోలో గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసొత్సవాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం ఎంవీఐ వెంకట పుల్లయ్య హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్లు సీట్ బెల్ట్ లు ప్రతి ఒక్కరూ ధరించాలనలన్నారు. ప్రతి డ్రైవర్ ఏకాగ్రతతో వాహనం నడపాలని, ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. ఇతరులతో సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదన్నారు. డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని, డిఫెన్స్ డ్రైవింగ్ అంటే తనకు తాను రక్షి ంచుకుంటూ ఇతరులను రక్షి ంచుకుంటూ డ్రైవింగ్ చేయడమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మణుగూరు డిపో మేనేజర్ శ్రీ శ్యాంసుందర్ మాట్లాడుతూ రహదారి భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని,ఎదురుగా వచ్చు వాహనాలను పాదాచారులను గమనించి వాహనాలను నడపాలని కోరారు. ప్రతి ఒక్కరూ లైన్ డ్రైవింగ్ చేయాలన్నారు. ఆర్టీసీ డ్రైవర్లు అనునిత్యం శిక్షణ ఇవ్వబడుతున్నదని, ఆర్టీసీలో ప్రయాణం సురక్షి తం అని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపో అధికారులు, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో రైతులు సస్యశ్యామలంగా ఉండాలి..



**కాటారం, జనవరి 1, ప్రభాతవార్త**

కాటారం మండలంలో వ్యవసాయ మార్కెట్ రైతులంత ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు



కురువాలని, పంటలు బాగా పండాలని, ప్రజా పాలన ప్రభుత్వంలో సస్యశ్యామలంగా ఉండాలని కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ఎల్లవేళలా మేము ప్రజల పక్షాన తోడు ఉంటామని పేర్కొన్నారు. గురువారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చినాల బ్రహ్మారెడ్డి, డైరెక్టర్లు మహేష్ తిరుపతి రావు, పిలమారి రమేష్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, ఎండీ. ఇర్షాద్, తోట రామకృష్ణ, సడవలి, నాయకులు ఆత్మకూరి కుమార్ యాదవ్, మహేష్, కొండగొర్ల రాంనారాయణ, దేవదాస్, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## జీపీఓల మండల అధ్యక్షునిగా సమ్మయ్య



**మహాముత్తారం, జనవరి 1, ప్రభాతవార్త**

రాష్ట్ర గ్రామ పాలన అధికారుల కమిటీ, జిల్లా గ్రామపాలన అధికారుల కమిటీ సూచనల మేరకు మహాముత్తారం మండల తహసీల్దార్ డి.శ్రీనివాస్, నాయబ్ తహసీల్దార్ సందీప్, గిర్దావర్ ఆధ్వర్యంలో మహాముత్తారం మండలం యొక్క జిపిఓ (గ్రామ పాలన ఆఫీసర్స్)కమిటీని గురువారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా బోర్లగూడెం క్లస్టర్ నందు గ్రామపాలన అధికారిగా విధులు నిర్వహిస్తున్న రావుల సమ్మయ్యని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఉపాధ్యక్షునిగా బొడ్డు వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా గుత్తికొండ సరోత్తం, కోశాధికారిగా నార మధూకర్, కార్యవర్గ సభ్యులుగా పోలం కవి, మెరుగు రాజేష్, లేల్ల సతీష్(జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ)లుగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం మండల జీపీఓల సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన రావుల సమ్మయ్యని కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### కోటగుళ్లలో మాజీ గ్రంథాలయ చైర్మన్ దంపతుల పూజలు

**గణపురం(భూపాలపల్లి టౌన్), జనవరి 1, ప్రభాతవార్త**

ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో గురువారం భూపాలపల్లి మాజీ గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ సునీత దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయానికి నూనె క్యాన్లను రమేష్ గౌడ్ సునీత దంపతులు అందజేశారు. ఆలయానికి నూనెను అందజేసిన దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## కొత్త సంవత్సరంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి



**నల్లబెల్లి, జనవరి 1, ప్రభాతవార్త**

గత సంవత్సర కష్టసుఖాల స్మృతులను గుర్తు చేసుకుంటూ కొత్త సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా ప్రజలంతా అన్ని రంగాలలో రాణిస్తూ సుభిక్షంగా ఉండాలని భగవంతుని కోరినట్లు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ద సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తన నివాసంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గస్థాయి నాయకులు కార్యకర్తలతో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు ప్రస్తుత ప్రజా ప్రతినిధులు పార్టీ యువత గురువారం పెద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేయడంతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పెద్ది మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో మన బీఆర్ఎస్ పార్టీ కుటుంబం మరింత బలోపేతం కావాలని అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కారం వైపు ప్రజల మధ్యలో ఉంటూ ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు స్థానిక నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు ప్రస్తుత ప్రజా ప్రతినిధులు పార్టీ యువత తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేను కలిసిన చంద్రయ్యపల్లి ఉపసర్పంచ్

**నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త**



మండలంలోని చంద్రయ్యపల్లి ఉప సర్పంచ్ ఐరెడ్డి జితేందర్ రెడ్డి గురువారం స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా సానుకూలంగా స్పందించినట్లు ఉపసర్పంచి జితేందర్ రెడ్డి తెలిపారు.

## సర్పంచులను సన్మానించిన బాల్యమిత్రులు



**నల్లబెలి, జనవరి 1, ప్రభాతవార్త**

ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలైనా సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ దంపతులను బాల్యమిత్రులు గురువారం ఘనంగా సన్మానించారు. నల్లబెల్లి గ్రామ సర్పంచ్ నాగేల్లి జ్యోతి ప్రకాష్ తోపాటు లెంకాలపల్లి గ్రామానికి చెందిన కస్తూరి విజయలక్ష్మి రవీందర్ లను చిన్ననాటి మిత్రులు (1992 93 ఎస్ఎస్సి బ్యాచ్ ) శాలువా కప్పి ఘనంగా సన్మానించడంతోపాటు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్.రవీందర్. బాల్య మిత్రులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## డీసీసీ అధ్యక్షురాలును కలిసిన కళాకారిణి శైలజ రమేష్



**బచ్చన్నపేట, జనవరి 1 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని చిన్నరామచర్ల గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారిణి కళ్లెం శైలజ రమేష్ గురువారం తన పుట్టినరోజు సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కార్యాలయంలో అధ్యక్షురాలికి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ధన్వంతి లక్ష్మీనారాయణ శైలజ రమేష్‌తో కేక్ కట్ చేయించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షుడు బెజగం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుకు ఢీకొని ఒకరు మృతి

**బచ్చన్నపేట, జనవరి 1 ప్రభాతవార్త :**




చెట్టుకు ఢీకొని ఒకరు మృతిచెందిన సంఘటన మండలంలోని సాల్వాపూర్‌లో చోటు చేసుకుంది. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చీర్ల వెంకటేష్ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం ఉదయం తన వ్యవసాయ బావి వద్దకు పాలు పితకడానికి వెళుతున్న క్రమంలో చెట్టుకు ఢీకొని గుంతలో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి స్థానిక ఎస్ఐ హమీద్ చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య లత, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం..



**మహాముత్తారం, జనవరి 1, ప్రభాతవార్త**

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని బోర్లగూడెం ఉప సర్పంచ్ వెన్నపురెడ్డి సాంభశివా రెడ్డి అన్నారు. మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామములో యువకులకు వాలీబాల్ క్రీడలను గురువారం ఆయన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతి అందజేశారు. వాలీబాల్‌లో ప్రథమ బహుమతి రూ.2,016, ద్వితీయ బహుమతి రూ.1,016, తృతీయ బహుమతి రూ.516అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు అజ్మీరా పావని-గణేష్, ముకులోత్ శ్రీను, అసోదుల శ్రీకాంత్, భీముని అశోక్, గిరిజన సహకార స్థంస్థ డైరెక్టర్ రాంనేని వెంకట్రాజం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుదాటి సుగుణకర్ రావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## భీమా కోరేగావ్ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించిన ప్రజా సంఘాల నాయకులు

**చిట్యాల, జనవరి 1 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నే యుగేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య సంఘం నాయకులతో కలసి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళువర్తించారు. అనంతరం బీమా కోరేగావ్ లో వీర మరణం పొందిన దళిత అమరులను స్మరిస్తూ నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య, పిసికే రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబాల అనిల్, సి పి ఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, ధర్మసమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి శీలపాక నాగరాజులు మాట్లాడుతూ 1818 జనవరి 1 న 500 మంది మహార్ సైన్యానికి 28 000ల మంది పిశ్వా సైన్యానికి జరిగిన యుద్ధంలో వారిని చిత్తూగా ఓడించి మహార్ దళితుల సైన్యం విజయకేతనం ఎగురవేయడం



జరిగిందని తెలిపారు. దళితుల ఆత్మగౌరవం కోసం చేసిన వారు చేసిన పోరాట పట్టుబాను గుర్తు చేశారు.ఆనాటి పరిస్థితులలో దళితులు నడుస్తే వారి నీడ భూమి మీద పడి మహిళ ఓ మహిళా శక్తి ఉద్యమానికి పూనుకుందని గుర్తు చేశారు. మూతికి ముంత నడుముకు తాటి కమ్మలు కట్టుకొని నడువాలని ఎన్నో చిత్రహింసలు పెట్టారని తెలిపారు . ఆ యుద్ధంలో 28 మంది మహార్ సైనికులు అమరులైనందున వారి ఆత్మకు శాంతి చేకూరలని నివాళులు అర్పించారు. బీమా కోరేగావ్ విజయోత్సవ దినంగా ప్రకటించిందని పేర్కొన్నారు. ఆ దినాన్ని ప్రభుత్వం భారతదేశ విముక్తి స్ఫూర్తి రోజుగా గుర్తించబడిందని అన్నారు . ఇదే స్ఫూర్తితో మహాత్మ జ్యోతిరావు పూలే, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఉద్యమాన్ని కొనసాగించారని తెలిపారు. ఆ ఉద్యమం ప్రపంచ చరిత్రను తిరగరాసిందని చెప్పారు. ప్రతి ఒక్క దళితుడు భీమా కొరేగావ్ గురుంచి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ మండల మాజీ అధ్యక్షులు సరిగొమ్ముల రాజేందర్ ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు ధర్మాసమాజ్ పార్టీ మండల కార్యదర్శి మాట్టేవాడ కుమార్, ఉపాధ్యక్షులు పుల్ల అశోక్, నాయకులు గుర్రపు తిరుపతి రాజమోళి, గడ్డం సదానందం, ఏకు కిషన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

**చిట్యాల, జనవరి 1 ప్రభాతవార్త :**




మండల కేంద్ర శివారు వెంకట్రావు (సి) గ్రామానికి చెందిన మృతులు ముడతనపల్లి లక్షీ ్మ రాజయ్య ల జ్ఞాపకార్థం వారి కుమారుడు సదానందం ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు. హాస్టల్ వార్డెన్ వేణు సింగ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేసి సదానందం తన ఔదార్యాన్ని చాటుకున్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన,సర్పంచ్

**మొగుళ్లపల్లి, జనవరి1, ప్రభాత వార్త:**




2026 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నూతన సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోతుగల్లు గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి అనంతరం తహసిల్దార్ జాలీ సునీతా రెడ్డికి మేమెంటోను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపిటిసి

**చిట్యాల, జనవరి 1 ప్రభాతవార్త:**



చిట్యాల మండల కేంద్రసివారు ఎంపీడీవో క్వార్టర్స్ కాలనీకి చెందిన కొంగ లచ్చుమ్మ ఆరోగ్యంతో మృతి చెందారు. మృతురాలి కుటుంబ సభ్యులను మాజీ ఎంపీటీసీ కటుకూరి పద్మ నరేందర్, టౌన్ అధ్యక్షుడు గంగాధరి రవీందర్ ప్రమర్శించి, ఓదార్చారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు అనకొండ కుమార్, వాడు సభ్యుడు అల్లం అనూష రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును కలిసిన కాంగ్రెస్ నాయకులు

**చిట్యాల, జనవరి 1 ప్రభాతవార్త:**



చిట్యాల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును గురువారం కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన సర్పంచ్

**మొగుళ్లపల్లి, జనవరి1, ప్రభాత వార్త:**



మండలం లోని గుండ్లకర్తి గ్రామంలో స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో పెండింగ్ లో ఉన్న వాటర్ ప్లాంట్ సమస్యను వారం రోజుల్లో పరిష్కారం చేస్తానని మాట ఇచ్చి, నేడు వాటర్ ప్లాంట్ కి పూర్తి స్థాయిలో మర్మత్తు చేసి ప్రజలకు ఒక సంవత్సరం పాటు ఎలాంటి రుసుములు లేకుండా రక్షి త మంచి నీటిని అందేందుకు సర్పంచ్ లింగంపల్లి సంజీవ రావు కృషి చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గుడెపు శ్రీనివాస్,కోర్కొల తిరుపతి వార్డు సభ్యులు సురేష్ , తిరుపతి , ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యాయామ ఉపాధ్యాయుడు మృతి

**బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 1.**



బయ్యారం మండలం ముస్తఫా నగర్ కు చెందిన జాతీయ స్థాయి ఖో ఖో క్రీడాకారుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్. బిక్కమ్(43) బుధవారం గుండె పోటుతో మృతిచెందడంతో మండల కేంద్రంలో విషాదచ్ఛాయలు అలుముకున్నాయి .షేక్.బిక్కమ్ 2008 మెగా డిఎస్సీ లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మూడో ర్యాంక్ సాధించి ఖమ్మం పట్టణంలో రిక్కా బజర్ గవర్నమెంట్ హైస్కూలులో వ్యాయామ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు.బుధవారం రాత్రి సమయంలో ఖమ్మం ఎన్టిఆర్ సర్కిల్ ప్రాంతంలో ప్రయాణం చేస్తున్న క్రమంలో చాతి నొప్పితో ఇబ్బంది పడుతుండగా స్థానికులు శ్రీ కృష్ణ ఆసుపత్రికి తరలించినప్పటికే ఆయన మృతి చెందినట్లు తోటి వ్యాయామ ఉపాధ్యాయ సంఘ నాయకులు తెలిపారు.ఆయన మృతిపై జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.మృతుడికి తల్లి,భార్య,ఇద్దరు కొడుకులు ఉన్నట్లు సమాచారం.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్

**భూపాలపల్లి, జనవరి 01, ప్రభాతవార్త**



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 5 ఇంక్లైన్ కమాన్ దగ్గర 7 కోట్ల రూపాయలతో కమ్యూనిటీ హాల్ మరియు అంబేద్కర్ భవనము నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పెద్దకుంటపల్లిలో 2 కోట్ల రూపాయలతో అంతర్గత సీసీ రోడ్లు మరియు సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.జంగేడులో 50 లక్షల రూపాయలతో వైకుంఠ ధామం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రాంనగర్ కాలనీలో 50 లక్షల రూపాయలతో బొగ్గు లోడింగ్ మరియు అన్ లోడింగ్ కార్మికుల యూనియన్ సంక్షేమ భవనం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూభూపాలపల్లి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను మెరుగు పరచడం తమ ప్రధాన లక్ష ్యమని పేర్కొన్నారు. కమ్యూనిటీ హాల్, అంబేద్కర్ భవనం వంటి ప్రజా ఉపయోగకరమైన నిర్మాణాలు సామాజిక ఐక్యతకు దోహదపడతాయని, అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులతో కాలనీలలో పారిశుద్ధం మెరుగుపడుతుందని తెలిపారు. వైకుంఠ ధామం నిర్మాణంతో అంత్యక్రియల సమయంలో కుటుంబాలకు సౌకర్యం కలుగుతుందని, కార్మికుల యూనియన్ సంక్షేమ భవనం ద్వారా కార్మికుల సమస్యలకు పరిష్కార వేదిక ఏర్పడుతుందని అన్నారు. అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూపాలపల్లి పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొంటూ, ప్రభుత్వం చేపట్టే ప్రతి అభి వృద్ధి కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శివాజీ విగ్రహానికి నిప్పు పెట్టిన దోషులను శిక్షి ంచాలి

### -రాష్ట్ర శివాజీ సేన జిల్లా అధ్యక్షులు జంజర్ల సురేష్

**భూపాలపల్లి టౌన్, జనవరి 1, ప్రభాతవార్త**

హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని వరంగల్ జిల్లా బంధన్‌పల్లి గ్రామంలో దుండగులు తగలబెట్టడం అత్యంత హేయమైన చర్య అని రాష్ట్ర శివాజీ సేన జిల్లా అధ్యక్షులు జంజర్ల సురేష్ అన్నారు. జాతి కోసం ధర్మ కోసం పోరాడిన మహనీయుడు విగ్రహాన్ని నిప్పు పెట్టడం అంటే మన ఆత్మగౌరవంపై జరిగిన దాడిగా పరిగణించాలని, ఇలాంటి దేశద్రోహ సమాజ విద్రోహ చర్యలకు పాల్పడిన దుండగులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షి ంచాలని రాష్ట్ర శివాజీ సేన జిల్లా అధ్యక్షులు జంజర్ల సురేష్ డిమాండ్ చేశారు.

## ప్రజల సమస్యే ప్రాధాన్యం..

**-మహదేవపూర్ సర్పంచ్ హసీనాబానో-అక్బర్ ఖాన్**

**-అంగడిబజార్ వద్ద మెట్ల నిర్మాణం..**

**-హర్షం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు**



**మహదేవపూర్, జనవరి 1, ప్రభాతవార్త**

మహదేవపూర్ అంగడి బజార్ వెనకాల ఎక్కడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మా దృష్టికి తీసుకొని వస్తే వెంటనే మెట్లు కట్టించడం జరిగిందని మహదేవపూర్ సర్పంచ్ హసీనాబానో-అక్బర్ ఖాన్ తెలిపారు.ప్రజల సమస్యే పరమావధిగా ముందుకు సాగడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుంగల శ్రీజ, వార్డు మెంబర్లు అస్రార్ ఖురేషీ, ముహమ్మద్, గడ్డం స్వామి, నల్లబూగ సమ్మయ్య, చంద్రశేఖర్, రాములు, మొగిలి, పద్మ పాల్గొన్నారు.

## ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



**మహదేవపూర్, జనవరి 1, ప్రభాతవార్త**

మహదేవపూర్ గ్రామ పంచాయతీలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలను గురువారం నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా సర్పంచ్ హసీనాబానో-అక్బర్ ఖాన్, ఉప సర్పంచ్ తుంగల శ్రీజ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులచే కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సన్మానం



**మహదేవపూర్, జనవరి 1, ప్రభాతవార్త**

ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మహదేవపూర్ సర్పంచ్‌గా హసీనాబానో-అక్బర్ ఖాన్, ఉప సర్పంచ్ తుంగల శ్రీజలు ఎన్నికయ్యారు. కాగా గురువారం మహదేవపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్, ఉప సర్పంచ్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో హార్వెస్టర్ వ్యాపారి మృతి

**తల్లాడ, జనవరి 01, ప్రభాతవార్త**

మండల పరిధిలోని అన్నారుగూడెంకు చెందిన దొడ్డా నరేందర్ అనే యువకుడు హోటల్లో టిఫిన్ చేస్తూ గుండెపోటుకు గురై మృతిచెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామంలో హార్వెస్టర్ ద్వారా వరి కోత కోయిస్తూ రైతులతో సౌమ్యంగా ఉండే రవీందర్ నూతన సంవత్సరం రోజు మిత్రుడితో కలిసి తల్లాడకు సమీపంలోని హోటల్ వద్ద టిఫిన్ చేస్తుండగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. దీంతో అన్నారుగూడెంలో విషాదం నెలకొంది.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత..



**-జిల్లాలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ప్రారంభం**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**-రోడ్డు భద్రత మాసోత్సవాల-2026 పోస్టర్ ఆవిష్కరణ**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు-2026 సందర్భంగా భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, జిల్లా రవాణా అధికారి (డిటీఓ) తదితరులు పాల్గొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 1 నుండి 31 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో, రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిరక్ష ్యం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి వాహనదారుడు, ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోతవాల సందర్భంగా జిల్లా పోలీసు శాఖతో పాటు రవాణా శాఖ అధికారులు సమన్వయంతో నెల రోజుల పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వాహనదారులకు సలహాలు, సూచనలు ఇవ్వడం, విద్యాసంస్థలు, గ్రామాలు, పట్టణాల్లో ప్రచార కార్యక్రమాలు, హెల్మెట్, సీట్‌బెల్ట్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్ట్ శాఖ అధికారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించడమే పోలీస్ విధి..

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**-జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సరం-2026 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్ పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు నూతన సంవత్సరంలో ఆరోగ్యంతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆయన మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించడమే పోలీస్ విధి అని పేర్కొంటూ, సీనియర్ అధికారులుగా ప్రజల అంచనాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. సమాజంలో మంచి, చెడు వ్యక్తులు ఉన్నప్పటికీ, నిర్దోషులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది పెట్టకుండా చట్టబద్ధంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లు ఎదురైనా, వాటిని సమర్థంగా అధిగమించడంలో సిబ్బంది అందరూ సమష్టిగా సహకరించారని ప్రశంసించారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా టీమ్‌వర్క్‌తో, ఒక కుటుంబంలా ఐక్యతతో, పూర్తి కమిట్‌మెంట్‌తో విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, వర్టికల్ డీఎస్పీ నారాయణ, సీఐలు, ఆర్ఐలు, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, డీపీఓ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉరివేసుకొని వృద్ధుడి ఆత్మహత్య

**కాటారం, జనవరి 1, ప్రభాతవార్త**

మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన సుందిళ్ళ లక్ష్మయ్య(75) అనే వృద్ధుడు అనారోగ్యంతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సుందిళ్ల లక్ష్మయ్య గత కొంతకాలంగా అధిక మద్యం సేవిస్తూ, మతి స్థిమితం లేకుండా ప్రవర్తించే వాడని, మృతుడి భార్య గత 30 సంవత్సరాల క్రితం మరణించగా అప్పటి నుండి తన కుమారులు, అక్కచెల్లెళ్ల వద్ద ఉంటూ జీవనం సాగించే వాడని తెలిపారు. ఇటీవలె మృతుడు లక్ష్మయ్యకు అనారోగ్యం భారిన పడినట్లు తెలిపారు. గ్రామ శివారులో గల పల్లె ప్రకృతి వనంలో గల ఓ చెట్టుకు టవాల్‌తో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కాగా మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు సుందిళ్ల రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్ తెలిపారు.

## సందాల్ వేడుకల్లో అపశ్రుతి..

**-జెండా ఎత్తుతుండగా విద్యుత్ షాక్..**

**-యువకుడు మృతి, మరొకరికి గాయాలు**



**మహదేవపూర్, జనవరి 1, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా చెన్నూరు గ్రామానికి చెందిన ఎంఏ.మజీద్(32), మహమ్మద్ సమీరుద్దీన్ మరియు కొంతమంది ముస్లిం వ్యక్తులు మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని మజీద్‌పల్లి దర్గా వద్ద సందాల్(జన్మదిన) కార్యక్రమంలో భాగంగా దర్గా వద్ద జెండా ఎక్కించే కార్యక్రమంలో భాగంగా ఇనుప పైపుకు జెండా బిగించి పైకి ఎత్తుతుండగా గురువారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు పైపు పక్కన ఉన్న 11కేవి కరెంట్ వైర్లకు తగలడంతో ఆ పైపును పట్టుకున్న ఎంఏ మజీద్, సమీరుద్దీన్‌లకు కరెంట్ షాక్ తగిలి అపస్మారక స్థితిలో పడిపోయారు. వెంటనే మహాదేవపూర్ గవర్నమెంట్ ఆస్పత్రికి తరలించగా మజీద్ చికిత్స పొందుతూ మరణించగా అతని అన్నయ్య మీర్జా అహ్మద్ అలీ బేగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతుందని కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాష రెడ్డి తెలిపారు.

## జిల్లా అభివృద్ధిలో అగ్రస్థానం లక్ష్యంగా ముందుంచాలి..

**-జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు**

**-ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీలకు కోట న్యూ ఇయర్ విషెస్**



**మహదేవపూర్, జనవరి 1, ప్రభాతవార్త**

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్తలను మర్యాదపూర్వకంగా కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉన్నత అధికారులతో పాటు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, కొత్త సంవత్సరంలో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలపాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## కేలండర్ ఆవిష్కరణ

**తల్లాడ, జనవరి 01, ప్రభాతవార్త**

దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర కేలండర్‌ను సినీ దర్శకులు రేలంగి నర్సింహారావు, ఎస్వీ కృష్ణారెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాసరి నారాయణరావు, పద్మ దంపతుల స్మారకార్థం యువజన సంఘంను ఏర్పాటు చేసుకుని సామాజిక కార్యక్రమాలు రూపొందించడం పట్ల నిర్వాహకులను అభినందించారు.

# సమిష్టిగా రోడ్డు ప్రమాదాలను నియంత్రిద్దాం

**ట్రాఫిక్ రూల్స్ వాహనదారుల, ప్రజలు పాటించాలి**

**జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం పోస్టర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.



ములుగు జిల్లాలో సమిష్టిగా అందరం కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పిలుపునిచ్చారు. ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ట్రాఫిక్ రూల్స్ పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో జాతీయ రోడ్డు మాసోత్సవం సందర్భంగా రవాణా శాఖ ఆధ్వర్యం లో ప్రచురించబడిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలకు సంబంధించిన ఫ్లెక్సీ, పోస్టర్లు, కరపత్రాలను అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి ఒకటి నుంచి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం జరుగుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు రవాణా శాఖ అధికారులు వివిధ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సామాజిక బాధ్యతగా ట్రాఫిక్ రూల్స్ అందరు పాటించేలా పెద్ద ఎత్తున అవేర్నెస్ తీసుకురావాలని పేర్కొన్నారు. ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలని తద్వారా వారి తల్లిదండ్రులకు వివరించేలా చూడాలని చెప్పారు. ఇందుకు ప్రైవేట్ స్కూల్స్ యజమాన్యాలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.నిరక్ష్యమ్ముగా, అతివేగము, డ్రంకెన్ డ్రైవ్, మొబైల్ ఫోను మాట్లాడుతూ వాహనదారులు వాహనాలు నడపవద్దని సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో అధికారులు విద్యార్థులను విస్తృతంగా భాగస్వాములు చేయాలని పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని బ్లాక్ స్పాట్స్ వద్ద తగిన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు రవాణా శాఖ పోలీస్ శాఖ సంయుక్తంగా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.వాహనాల్లో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు. కండీషన్‌లో ఉన్న వాహనా లనే నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్ డి ఓ వెంకటేష్, ఆర్ టి ఓ శ్రీనివాస్, ఏ.ఎం. వి.ఐ. వినోద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## జిల్లా కలెక్టర్ కి శుభాకాంక్షలు తెలిపిన బాల సదనం బాలలు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.



నూతన సంవత్సరం సందర్భంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా జిల్లా సంక్షేమ అధికారి తుల.రవి ఆధ్వర్యంలో బాలసదనం బాలలతో జిల్లా కలెక్టర్ కి పుష్పగుచ్ఛంతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాలలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం పుట్టినరోజు జరుపుకునే బాలలకి పుట్టినరోజు శుభాకాంక్షలు కూడా తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా మహిళలు, పిల్లలకి అత్యుత్తమమైన సేవలను అందించాలని తెలుపుతూ నేటి బాలలు రేపటి పౌరులనీ, బాలికలు ఉత్తమంగా చదువుకునేటట్టుగా మంచి క్రమశిక్షణతో పెరిగేటట్టుగా వారిని చూసుకోవాలని తెలపడం జరిగింది.కలెక్టర్ ని కలిసిన వారిలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్,రమాదేవి, సఖి, లావణ్య, నరేష్, డిసిపియువిభాగం సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్, సఖి, మహిళా సాధికారత కేంద్రం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం సిబ్బంది అందరూ కలిసి గౌరవ జిల్లా కలెక్టర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కలెక్టర్ కి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఉద్యోగులు.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.



జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు.గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, ఆర్ డి ఓ వెంకటేష్,డిఆర్డిఓ శ్రీనివాస్ రావు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ, పూల మొక్కలను, హాస్టల్ విద్యార్థుల ఉపయోగార్థం బుక్స్, దుప్పట్లు అందచేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, అధికారులకు,సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజల సహకారం కొనసాగాలని, జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిపేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతరను అధికారులు విజయవంతం చేయాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించాలని అధికారులకు సూచించారు. నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ ఆరోగ్యం, సుఖసంతోషాలు,శాంతి, సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగుతూ జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. వివిధ విభాగాల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడి సమక్షంలో లో నాగ రమేష్ పుట్టిన రోజు వేడుకలు

మంగపేట జనవరి1, ప్రభాతవార్త.

మంగపేట మండల లోని రాజుపేట లక్ష్మీ ్మపురం కి చెందిన బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగ రమేష్ పుట్టిన రోజు వేడుకలను బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష ్మణ్ బాబు సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ నాగ రమేష్ పుట్టినరోజు సందర్భంగా కాకుల మర్రి లక్ష ్మణ్ బాబుశ్రీలత దంపతులు నాగ రమేష్ ని శాలువతో సన్మానించి, కేక్ కట్ చేయించారు. ఏ టునాగారం మండల అధ్యక్షులు గడదసు సునీల్, జిల్లా నాయకులు ప్రదీప్ రావు, తాటి కృష్ణ, చిట్టిమల్ల మల్లయ్య, నరేందర్, కమలాపురం గ్రామ అధ్యక్షులు తుక్కాని శ్రీను పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

గోవిందరావుపేట ప్రభాతవార్త




మండల వ్యాప్తంగా 2026 నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు చలిని సైతం లెక్కచేయకుండా కోడికూతనే లేచి వాకిలి ఊడ్చి కల్లాపు చల్లి, అందమైన ముగ్గులు వేసి రంగుల అద్ది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. చాలామంది నూతన సంవత్సరం నూతనంగా శుభసూచకంగా సాగాలని దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు ప్రార్థనలు చేశారు. సోషల్ మీడియా వేదికగా గత రెండు రోజులుగా పలువులు రాజకీయ నాయకులు ప్రముఖులు ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఒకరికొకరు గ్రూపులలో మెసేజ్లు సెండ్ చేసుకున్నారు. నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రశాంతంగా జరగాలని పోలీసులు ఒకరోజు ముందుగానే హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ఇలాంటి గొడవలకు తావు లేకుండా నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.

## జాతర సందర్భంగా విద్యుత్తు లైన్ల పునరుద్ధరణ

గోవిందరావుపేట ప్రభాతవార్త.



పసర వ్యాపార కేంద్రమైన పసర లో మేడారం మహా జాతర సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్తు లైను పునరుద్ధరించినట్లు పసర పోలీస్ స్టేషన్ 2 ఎస్సై నాగరాజు తెలిపారు. గురువారం పసర గ్రామంలో నాగరాజు మాట్లాడుతూ గతంలో 25 ఫీట్ల పరిధిలో విద్యుత్ పోల్స్ ఉండేవి. తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తయి దీనిని దృష్టిలో ఉంచుకొని ఈసారి 33 అడుగుల పరిధిలో నూతన విద్యుత్ స్తంభాలను వేసి లైన్లను పునరుద్ధరించడం జరిగిందని అన్నారు. ఈ ప్రయత్నంలో సహకరించిన విద్యుత్తు సిబ్బందికి మరియు వర్తక సంఘం సభ్యులకు ఎస్ ఐ నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు

## విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.

గురువారం కలెక్టరేట్ లో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఐఎఎస్ కు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసారం హాస్టల్ విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు దుప్పట్లు మొదలగునవి మాత్రమే తీసుకురావాలని సూచించడంతో గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నుండి హాస్టల్ పిల్లలకు దుప్పట్లు, వాటర్ బాటిల్స్, స్టేషనరీ పెద్ద ఎత్తున కలెక్టర్ కు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం.సంపత్ రావు మాట్లాడుతూ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ పక్షాన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మహేందర్ జి అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, సంఘ నాయకులు ప్రకాశ్ రెడ్డి, కే కొమురయ్య, బి శ్రీనివాస్, కె శిరీష, ఎం రాజు, ఏ రాజ్ కుమార్, విజయ భాస్కర్, యశ్వంత్, రఫీక్, దుర్గారావు, సారంగపాణి రాజేశ్వరరావు, రహీం, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# భక్తుల్లో మేడారం జాతర విశ్వాసాన్ని పెంచాలి

**కమిషన్ ల కోసం ఆరాటం వద్దు**

**బడే నాగజ్యోతి**

మంగపేట జనవరి1, ప్రభాత వార్త.

ఆసియా ఖండం లోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం సమ్మక్క సార్లమ్మ జాతర. అని మంత్రులు, అధికారులు జాతరపై నిరక్ష ్యల్లి వ్యవహారిస్తున్నారని, కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి సంబంధించిన మేడారం జాతరను మంత్రులు కమిషన్ల కోసం రాజకీయం చేయడం ఏ రకంగానూ సమర్థనీయం కాదు అని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బడే నాగజ్యోతి విమర్శించారు.టెండర్ల లొల్లి కమిషన్లు దండుకోవడానికి జాతరలో పెద్ద మొత్తంలో జరిగే పనుల టెండర్లలో కమిషన్ లో దండుకోవడానికి చూస్తున్నారు తప్ప భక్తుల సౌకర్యాలు పట్టించుకోవడం లేదు, మంత్రులు ప్రజల మనసుల్లో ఉండాలి కానీ కాంటాక్ట్ మనసులుగా మారడం వలనే నేడు పనులు సత్తనడకలో సాగుతున్నాయి నాసిరకంగా సాగుతున్నాయి ,జాతరలో భారీ మొత్తంలో జరిగే పనుల టెండర్లలో కమిషన్లు, కోసమే చూస్తున్నారు తప్ప భక్తుల సౌకర్యాల గురించి పట్టించుకోవడం లేదు మంత్రులు ప్రజల మనుషులుగా ఉండాలి కానీ, కాంట్రాక్టుల మనుషులుగా మారడం వల్లనే నేడు పనులు నత్తనడకన సాగుతున్నాయి.పనుల నాణ్యత భక్తుల పాట్లు మరుగుదొడ్లు, నీటి కొరత మహిళా భక్తులు అధికంగా వచ్చే ఈ జాతరలో టాయిలెట్స్ లేకపోవడం, తాగునీరు అందకపోవడం కంటే దారుణం మరొకటి లేదు. ముందస్తు వస్తున్న భక్తులకు అనేక అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం, అధికారులు ఏం చేస్తున్నారు జాతర మెయిన్ డేట్స్ కంటే ముందే వేలాది మంది భక్తులు మేడారం చేరుకుంటున్నారు. పనులు



ఇంకా జరుగుతూనే ఉండటంతో, ఇసుకదుమ్ము మధ్య భక్తులు నరకయాతన పడుతున్నారు. మేడారం జాతరలో లక్షలా మంది భక్తులు వచ్చే జాతరలో ఏదైనా చిన్న అసౌకర్యం జరిగినా లేదా తొక్కిసలాట వంటి ప్రమాదాలు సంభవించినా దానికి దేవాదాయ శాఖ, రాష్ట్ర ప్రభుత్వము మరియు మంత్రి సీతక్క పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇప్పటికైనా మంత్రులు పంతాలు పక్కన పెట్టి మేడారం గడ్డపై అడుగుపెట్టి పనులను వేగవంతం నాణ్యతతో చేయాలి. ఇప్పటికైనా మంత్రి సీతక్క గారు కమిషన్ల కోసం చూడకుండా భక్తుల సౌకర్యాలు దృష్టిలో పెట్టుకొని పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయించాలి అని బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు.

## ఏటూరునాగారం వార్త

## రామప్పలో ఆర్టీసీ పాయింట్‌ను ఏర్పాటు చేయాలి

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



ప్రముఖ శైవ క్షేత్రమైన పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయం వద్ద ఆర్టీసీ పాయింట్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకులు వకుళాభరణం శ్రీనివాస్ సంబంధిత అధికారులను కోరారు. మేడారం జాతర సందర్భంగా లక్షలాదిమంది భక్తులు రామప్ప దేవాలయం దర్శించుకుంటారని ఇంకా చాలామంది భక్తులు రావడానికి బస్సు సౌకర్యం లేక సరిగా లేక దూరప్రాంత వాసులు రాలేకపోతున్నారని శ్రీనివాస్ అన్నారు. ములుగు, ఘనపూర్, జంగాలపల్లి, వద్ద ఆర్టీసీ బస్సు పాయింటు ఏర్పాటు చేస్తారని అక్కడి నుండి రామప్పకు రావడానికి నానా ఇబ్బందులు పడతారని ఆయన అన్నారు. రామప్పలో ఆర్టీసీ పాయింట్ ఏర్పాటు వలన ఆర్టీసీ, దేవదాయ శాఖల ఆదాయాన్ని సైతం పెంచుకోవడమే కాకుండా భక్తులకు దర్శనాన్ని కల్పించినవారు అవుతారని శ్రీనివాస్ అన్నారు. అలాగే రామప్పలో ఆర్టీసీ పాయింట్ విషయమై త్వరలో వరంగల్ ఆర్ఎం ను కలిసి నివేదిక ఇస్తామని ఆయన పేర్కొన్నారు. అలాగే రామప్పలో వాహనాల పార్కింగ్ సౌకర్యం సరిగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జాతర సందర్భంలో వేల సంఖ్యలో వాహనాలు వస్తాయని భక్తులకు ఎటువంటి సమస్యలు రాకుండా సంబంధిత శాఖల అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని శ్రీనివాస్ కోరారు.

## ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న క్యాంప

**అధికారుల అసమర్థతే నిదర్శనం.**

**మహా జాతరనే క్యాష్ చేసుకోవాలనుకుంటున్న డీలర్లు.**

**గడువు ముగిసిన శీతల పానీయాలకు ఖరీదు కడుతున్న ప్రజలు.**

గోవిందరావుపేట ప్రభాతవార్త

పసర, చల్వాయి, గోవిందరావుపేట, మేడారం సమ్మక్క సారలమ్మ మండలంలో క్యాంప సంస్థ ఆదాయమే లక్ష ్యంగా గడువుదీరిన పానీయాల అమ్మకం మండలంలో శీతల పానీయాల కంపెనీ క్యాంప తన తీరు మార్చుకోవడం లేదనీ, ఆదాయమే లక్ష ్యంగా గడువు తీరిన పానీయాలను విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతుందని ప్రజలు అంటున్నారు.గతంలో రెండు మూడు పర్యాయములు గడువు తరిన పానీయాలను అమ్ముతూ పట్టుబడిన క్యాంప కంపెనీ తిరిగి గురు వారం కూడా మార్కెట్లో పలు షాపులలో గడువు తీరిన శీతల పానీయాల బాటిల్స్ లభ్యం అయ్యాయి.వీటిపై షాపు యజమానులను వివరణ కోరగా తాము ఎప్పటికప్పుడు డిస్ట్రిబ్యూటర్ కు తెలియజేస్తున్నామని, అయినా సత్వరంగా స్పందించకుండా ఆలస్యం చేస్తున్నారని అన్నారు. ఒకవైపు మేడారం మహా జాతర మరోవైపు భక్తుల తాకిడి ఇదే అదనుగా సదరు డిస్ట్రిబ్యూటర్ వినియోగదారులు అంతగా దృష్టి సారించి చూడరు అనే సంకల్పంతో వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు అని తెలుపుతున్నారు.దీనిని నివారించాల్సిన అధికారులు ఒకసారి వచ్చి కంటి తుడుపు చర్యగా గోడౌ న్ పర్యవేక్షి ంచి వెళ్లడం జరిగిందని తెలిపారు. కానీ ప్రతినిత్యం మార్కెట్లో లభిస్తున్న గడువు దాటిన శీతల




పానీయాల సంగతి ఏంటని వినియోగదారులు ప్రశ్నిస్తు న్నారు. అధికారుల అండదండలతోనే ఈ వ్యాపారం యదేచ్ఛగా కొనసాగుతుందని ఇన్నిసార్లు పలు దిన పత్రికలలో వినియోగదారులు తెలిపిన కేసులు నమోదు చేయకపోవడంపై ఆంతర్యం ఏంటని అడుగుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మార్కెట్ ను లోతుగా పరిశీలించి వినియోగదారులకు న్యాయం చేయాలని, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఇలాంటి కంపెనీలపై తగు న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని, పసర, చల్వాయి, గోవిందరావుపేట, మేడారం సమ్మక్క సారలమ్మ మండలం ప్రజలు కోరుకుంటున్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చైర్మన్ గా బౌతు రమేష్ ఎన్నిక

భూపాలపల్లి టౌన్, జనవరి 01, ప్రభాతవార్త:



జయశంకర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చైర్మన్ గా బౌతు రమేష్ ఎన్నికయ్యారు.. భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రమేష్ కు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బౌతు రమేష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ఎస్సీ చైర్మన్ నాగరి గారి ప్రీతం, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ దబ్బేట రమేష్, పిసిసి సభ్యులు చల్లూరి మధు, జిల్లా నాయకులు ఇస్లావత్ దేవన్ ల కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ స్థాయి ఖోఖో పోటీల పోస్టర్ ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కాజీపేట్ జనవరి 01(ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్రము ఖ్యమంత్రి, ఎనుముల. రేవంత్ రెడ్డి ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్,జంగా.రాఘవ రెడ్డి అనంతరం ఈనెల 11వ తారీకు నుండి 15 వరకు కాజీపేట రైల్వే స్టేడియం లో నిర్వహించబోయే 58వ జాతీయస్థాయి సీనియర్ ఖోఖో పోటీల పోస్టర్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. తెలంగాణ ఖోఖో సంఘం ప్రధాన కార్యదర్శి ,నాతి.కృష్ణమూర్తి,సంయుక్త కార్యదర్శితోట. శ్యాంప్రసాద్, కార్యవర్గ సభ్యులు,సదానందం,యమ్ రమణ,వీ. స్వప్న,రాజారపు.రమేష్,గుండాల.అనిల్ రాజ్,పాల్గొన్నారు.

## చర్చి లో నూతన సంవత్సర వేడుకలు

**హాజరై కేకు కట్టింగ్ చేసి శుభాకాంక్షలు**

**తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

మంగపేట జనవరి1, ప్రభాతవార్త.



మంగపేట మండలం లోని నర్సింహసాగర్ గ్రామం లో పాస్టర్ యుకే లాజర్ పిలుపు మేరకు గురువారం చర్చి ప్రార్థనలకు హాజరై కేకు కట్టింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరములో యేసు క్రీస్తు వలె సమాజములో జనుల పట్ల దయతో ప్రేమతో ఉండాలని ఆయన బాటలో నడవడం మంచి మార్గాన్ని సూచిస్తుందని అన్నారు జీవితం ఏది మనకి ఎదురొచ్చి ఏది ఇవ్వదుమనమే ఎదురెల్లి తీసుకోవాలి అనిప్రయత్నం ఆపకుడదు అనిప్రతిఫలం అదే వస్తుంది అనిఈ నూతన సంవత్సరం మీ కలలకు దారి చూపించే సంవత్సరంగా మారాలని ఆకాంక్షి స్తున్నామని మీకు మీ కుటుంబ సభ్యులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు అని అన్నారు. కార్యక్రమములో జిల్లా కాంగ్రెస్ హ్యూమాన్ రైట్స్ చైర్మెన్ జగన్ మోహన్ రెడ్డి,జిల్లా ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మెంబర్ మురుకుట్ల నరేందర్,గ్రామ పార్టీ అధ్యక్షులు తాతినేని హరిక్రుష్న,బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటబొయిన నర్సింహారావు,దోమల నరేందర్,అన్నాల వెంకన్న,బోడ సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ వేతనం గ్రామాభివృద్ధికి కేటాయిస్తా

**రంగయపల్లి సర్పంచ్ మండల రజిత మహేందర్**

**భీమదేవరపల్లి:జనవరి 01(ప్రభాతవార్త)**

భీమదేవరపల్లి:రంగయపల్లి గ్రామాన్ని జిల్లాలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని సర్పంచ్ మండల రజిత మహేందర్ తెలిపారు. ఈ మేరకు తనకు రానున్న సర్పంచి గౌరవ వేతనాన్ని పూర్తిగా గ్రామ అభివృద్ధికి కేటాయిస్తానని హామీ ఇస్తూ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొని, రంగయపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని కలెక్టర్‌ను కోరారు. గ్రామాభివృద్ధికి తాము పూర్తిస్థాయిలో సహకరిస్తామని తెలిపారు. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ గ్రామాభివృద్ధికి సమిష్టిగా ముందుకెళ్లాలని



సూచిస్తూ, అవసరమైన సహకారం తప్పకుండా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ ఎలబోయిన రజిత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చవ్వాల బుచ్చయ్య, మాజీ ఎంపీటీసీ సట్ల రఘుపతి, జిమ్మల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెగా క్రికెట్ టోర్నమెంట్ కరపత్రం ఆవిష్కరించిన సర్పంచ్ లక్ష్మారెడ్డి

**భీమదేవరపల్లి: జనవరి 1 (ప్రభాత వార్త)**

భీమదేవరపల్లి:హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గాంధీనగర్ గ్రామంలో జనవరి 4వ తేదీన మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని క్రికెట్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం గాంధీనగర్ గ్రామ సర్పంచ్ లక్ష్మారెడ్డి క్రికెట్ టోర్నమెంట్ కు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ నేటి యువత ఆత్మస్థైర్యం కోల్పోయి, మానసిక ఒత్తిడికి గురై, డ్రగ్స్, ఆన్లైన్ గేమింగ్, మద్యం కు బానిసవ్వడం, మద్యం మత్తులో వాహనాలను అతివేగంగా నడపుతూ, అసంఘటిత కార్యక్రమాలకు పాల్పడుతూ, ఆత్మహత్యలు చేసుకొని కుటుంబాలలో దుఃఖాన్ని మిగిల్చుతున్నారు. యువతలో మార్పు కోసం చేసే ప్రయత్నంలో భాగంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్



వార్డు సభ్యులు తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ వార్డు సభ్యులు తాళ్లపల్లి రమేష్, తాళ్లపల్లి అశోక్, నిర్వాహణ కమిటీ సభ్యులు తూముల అరవింద్, తాళ్లపల్లి ప్రసాద్, తాళ్లపల్లి అరవింద్, తాళ్లపల్లి విక్రం, తాళ్లపల్లి ఉదయ్ కిరణ్, తాళ్లపల్లి సంపత్, తలపల్లి బిన్ను, తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత నియమాలు పాటిస్తూ డ్రైవింగ్ చేయండి

**ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భానుకిరణ్**

**జనవరి 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:సురక్షిత నియమాలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని ఆర్టీసీ వరంగల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భానుకిరణ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సడన్ సురక్ష జీవన్ రక్ష కార్యక్రమం జనవరి 1, 2026 నుండి 31 జనవరి, 2026 వరకు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి ఐపీఎస్ ఆదేశాల ప్రకారం గురువారం వరంగల్ 2 డిపోలో భద్రత వారోత్సవాలు జరిగాయి. ఈ సమావేశానికి డిపో మేనేజర్ ఎం. రవిచందర్ అధ్యక్షత వహించగా డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భానుకిరణ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భానుకిరణ్ మాట్లాడుతూ ప్రమాదాలు తగ్గించే దిశగా ఈ భద్రతా వారోత్సవాలు జనవరి 1 నుండి, జనవరి 31 వరకు జరుగుతున్నాయని దానిలో భాగంగా ప్రతి ఒక్క డ్రైవర్ రాబోయే కాలంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా సేఫ్టీగా సురక్షిత నియమాలు పాటిస్తూ డ్రైవింగ్ చేసి ప్రమాదాల రేషియోను పూర్తిగా తగ్గించి వరంగల్ 2 డిపోకు ప్రమాద రహిత డిపోగా పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా డ్రైవర్ల ఆరోగ్య రక్షణ కోసం సేఫ్టీ వార్డెన్ లను నియమించామని ఎప్పటికప్పుడు సేఫ్టీ వార్డెన్లు డ్రైవర్ యొక్క ఆరోగ్య పరిస్థితిలను, వారి జీవనశైలిని పరిశీలిస్తూ ఎటువంటి టెన్షన్ లేకుండా డ్రైవింగ్ చేసే విధంగా సేఫ్టీ వార్డెన్లు పనిచేస్తారని అన్నారు. డ్రైవర్లు విధులకు వచ్చేటప్పుడు ఎటువంటి టెన్షన్ లేకుండా డ్రైవింగ్ చేయాలని ఏమైనా సమస్యలు ఉంటే డ్రైవింగ్ లో ఆలోచించవద్దని, అవసరమైతే సేఫ్టీ వార్డెన్ ల సహాయం తీసుకోవాలని అన్నారు. అంతేకాక డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ఫోన్ మాట్లాడవద్దని, దానివల్ల అధికంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే ఆ డ్రైవర్ పై తగిన చర్యలు తీసుకుంటామని, కాబట్టి తమ యొక్క విధులు సక్రమంగా చేయాలని మరియు పాన్ గుట్కా మద్యం తదితర చెడు అలవాట్లు ఏమైనా ఉంటే వెంటనే మానివేయాలని, ఈ దురాలవాట్ల వలన ఆరోగ్యం చెడిపోవటమే కాకుండా ఆర్థిక నష్టం, ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని, తమ యొక్క కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని మంచి అలవాట్లతో మెలగాలని అన్నారు. రాబోయే మేడారం జాతరలో ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా క్షేమంగా సురక్షితంగా వారి గమ్యస్థానాలు చేర్చాలని, ఆర్టీసీకి మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు. ముఖ్యంగా ఈ డిపోలో 112 జేబీఎం బస్సులు (ఎలక్ట్రికల్ బస్సులు) ఉన్నాయని, జేబీఎం బస్సు డ్రైవర్లు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయవద్దని, ఏ చిన్న తప్పు జరిగినా ఆర్టీసీకి చెడ్డపేరు వస్తుందని, కాబట్టి జేబీఎం డ్రైవర్లు కూడా ఆర్టీసీ కి సంబంధించిన వారే కాబట్టి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా డ్రైవింగ్ చేస్తూ ఆర్టీసీకి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎం. రవిచందర్ తో పాటు అసిస్టెంట్ మేనేజర్ భవాని, ఎం.సి. ముత్తయ్య, జేబీఎం (ఎలక్ట్రికల్ బస్సులు) మేనేజర్ యువతేజ తోపాటు సెక్యూరిటీ హెడ్ గార్డ్ డి.ఎల్. రెడ్డి, సేఫ్టీ వార్డెన్ ఎస్. బాబురావు, ఎడిసిలు, కంట్రోలర్లు, ఆర్టీసీ డ్రైవర్లు, జేబీఎం డ్రైవర్లు, కండక్టర్లు, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## జనవరి 4న జూనియర్ బాలబాలికల బాల్ బ్యాడ్మింటన్ సెలక్షన్స్

**ప్రభాతవార్త సుబేదారి**



:జనవరి 4న అనగాఆదివారం రోజు ఉదయం 10 గంటలకు హనుమకొండ జేఎన్ఎస్ గ్రౌండ్స్ బాల్ బ్యాడ్మింటన్ గ్రౌండ్స్ యందు జూనియర్ బాలబాలికల సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సెక్రటరీ బేర వీరన్న ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సెలక్షన్స్ లో చక్కటి ప్రతిభ కనబరిచిన బాలబాలికలను జిల్లా జట్టు కు ఎంపిక చేసి నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో ఈనెల 10/01/ 2026 నుండి 12 /1/2026 వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నారు కావున ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఇవి నాలుగు ఒకటి రెండు వేల ఇరవై ఆరు రోజున ఉదయం 9 గంటలకు ప్రధాన కార్యదర్శి బేరవీరన్న కు రిపోర్ట్ చేయవలసిందిగా తెలియజేశారు

## గట్ల నర్సింగాపూర్ గ్రామపంచాయతీలో నూతన సంవత్సర వేడుకలు

**భీమదేవరపల్లి: జనవరి 1 (ప్రభాత వార్త)**



గట్లనర్సింగాపూర్ గ్రామపంచాయితీ కార్యాలయంలో 2026 నూతన సంవత్సర వేడుకలు సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రజలకు తెలుపుతూ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో గ్రామ ఉప సర్పంచ్ బోడిగే శ్రీనివాస్, కార్యదర్శి గుడికందుల మధు, వార్డు సభ్యులు దుర్శనపెల్లి మంగ, పెద్దబోయిన రమాదేవి, మేరుగు శోభ, సంగ ఐలయ్య, కాసనగొట్టు సాయిరాం, చిలుక ప్రమోద్, మాద్గుల అమర్, అంగిడి రాజమ్మ, మంద పద్మ, బొల్లంపల్లి రాజయ్య, మొలుగు కవిత , గ్రామపెద్దలు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో అట్టహాసంగా సాగిన నూతన సంవత్సర వేడుకలు

**భారీగా తరలివచ్చిన వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు**

**పోటా పోటీగా 2026 క్యాలెండర్ ఆవిష్కరణ**

**ఉద్యోగుల భాగస్వామ్యంతోనే జిల్లాగా ప్రగతి సాధ్యం**

**జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా ఉండేలా పనిచేయాలి**

**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య డాక్టర్ శారద**



వరంగల్ కలెక్టరేట్ జనవరి 01: జిల్లా ప్రజలు సుభిక్షంగా జీవించడానికి ఉద్యోగులందరూ అంకితభావంతో పనిచేయుటకు భాగస్వామ్యులు అయినప్పుడే జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్ డిఆర్డిఏ) ఉద్యోగుల తో పాటు వివిధ శాఖల ఉద్యోగులు ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్ సత్యశారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, వరంగల్ ఆర్డిఓ సుమ, సీఈవో, డిఆర్డిఓ రామ్ రెడ్డి లకు పుష్పగుచ్ఛాల అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి మిఠాయి పంపించేశారు. అనంతరం సెర్ప్, గ్రామీణ అభివృద్ధి సంస్థ, రెవిన్యూ శాఖల ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తోపాటు వివిధ శాఖల 2026 నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీలను, ఆవిష్కరించారు.కలెక్టర్ సత్యసారద మాట్లాడుతూ... జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా జీవించాలని, ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్లో నిర్వహించే నూతన సంవత్సర వేడుకలు జిల్లాలోని వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు భారీగా తరలివచ్చి పోటాపోటీగా నూతన క్యాలెండర్ డైరీలను ఆవిష్కరించడంతో కలెక్టరేట్ ప్రాంగణమంతా సంతోషాల సందడితో జాతర వాతావరణాన్ని తలపించింది. సెర్ప్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, రెవెన్యూ, పోలీస్, విద్య వైద్య ఆరోగ్య వ్యవసాయ శాఖ అధికారులు ఉద్యోగులు టీఎన్జీవో, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ ఉద్యోగ సంఘాల నాయకులు, ఆదరసంది, రాజీరు, కాందారి సారయ్య జిల్లా ప్రధాన కార్యదర్శులు గోలి కొమురయ్య గూగులోత్ వెంకన్న డిఆర్డిఏ ఏపీ డి రేణుకా దేవి, వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు మరి దాసు అనిల్ కుమార్, రేవతి, వరలక్ష్మి, ఏ, సుధాకర్ శ్రీనివాస్, లవ కుమార్, వనమ్మ రంగు కిరణ్, సుధాకర్ రమేష్ రాజీర్, ఏలియా, శ్యాసన్ మోహన్ బాబు రాజయ్య, రాజు, రమేష్, సుజాత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

## మేయర్ కు శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్

వరంగల్ సిటీ జనవరి1 ప్రభాతవార్త



నూతన సంవత్సరం పురస్కరించుకొని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ని గ్రేటర్ వరంగల్ కమిషనర్ చాహత్ భాజ్ పాయ్ ప్రధాన కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్క అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన మేయర్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో అందరి సహకారంతో నగరం మరింత పురోభివృద్ధి లో దూసుకు వెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బిఎన్ఆర్ కెఎస్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**రాష్ట్ర ప్రచార కార్యదర్శి, వరంగల్ జిల్లా ఇంఛార్జి వేములకొండ సంపత్**

వరంగల్ సిటీ జనవరి1 ప్రభాతవార్త



భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం యొక్క నూతన సంవత్సర క్యాలెండర్ ను సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి, వరంగల్ జిల్లా ఇంఛార్జి వేములకొండ సంపత్ అధ్వర్యంలో సర్పంచ్ పుట్ట రేణుక కుమారస్వామి, ఎన్ఆర్ఐ రాంరెడ్డి,కార్మిక నాయకుల తో కలిసి ఆవిష్కరించారు. అనంతరంసర్పంచ్, ఎన్ఆర్ఐ లకు పూల మొక్క ను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ కార్మిక సంఘం నాయకులకు, బిఎన్ఆర్ కేఎస్ సంఘం కోసం కృషి చేయాలని, కమిటీ హాల్ నిర్మాణానికి సహాయ సహకారాలు కావాలని సర్పంచ్, ఎన్ఆర్ఐ లను కార్మిక పక్షాన కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి అజీముద్దీన్,కిమ్మసాని శ్రీను, పసునూటి మధు, పుట్ట రమేష్ ,ఎండి భాషా, ప్రశాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో నూతన సంవత్సరం వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 1 ప్రభాతవార్త :

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఫ్యాకల్టీ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కొత్త సంవత్సరం కళాశాలలో పనిచేసే అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులందరికీ మంచి ఆరోగ్యం, సుఖసంతోషాలు, విద్య ప్రగతిని అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## కేయూ బ్యాడ్మింటన్ పురుషుల జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 1 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ కేయూ బ్యాడ్మింటన్ పురుషుల జట్టును ఎంపిక చేసినట్లు యూనివర్సిటీ క్రీడాకార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరులోని కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని వారు తెలిపారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ ఫెస్టివల్

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 1 ప్రభాతవార్త :

ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ ఫెస్టివల్ ఈనెల 6వ తేది (మంగళవారం) ఉదయం 8గంటల నుంచి విశ్వవిద్యాలయ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు, దీనికి సంబందించిన గోడపత్రికను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంతో కలిసి విడుదల చేసినట్లు, ఆసక్తి ఉన్న వాలంటీర్లు లిటరరీ, క్రియేటివ్, పెర్ఫార్మింగ్ ఆర్ట్స్, ఎగ్జిబిషన్‌లో నమోదు చేసుకోవాలని విజేతలకు బహుమతుల ప్రధానం అదే రోజు ఉంటుందని, ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ ప్రిన్సిపాల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.జ్యోతి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ ఆచార్య మామిడాల ఇస్తారి, డాక్టర్ కే.ఐలయ్య, ప్రోగ్రాం ఆఫీసర్స్ సుంకరి శ్రీదేవి, ఎ.రమేష్, ఎ.శ్రీలత తదితరాలు పాల్గొన్నారు.



## కేయూ ఇంటర్ కాలేజీయేట్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 1 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వ విద్యాలయం ఇంటర్ కాలేజీయేట్ క్రికెట్ టోర్నమెంట్ మెన్ వరంగల్ జోన్ 2025-26 ముగింపు కార్యక్రమం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం, విశిష్టఅతిథిగా యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ వై. వెంకయ్య పాల్గొన్నారు. ఆచార్య రామచంద్రం మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యం మానసికవికాసం, క్రమశిక్షణ, ఏకాగ్రత జట్టు స్ఫూర్తిని పెంచుతాయని, ఒత్తిడిని తగ్గిస్తాయని, గెలుపు ఓటములు నేర్పుతా యన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ, ఫిజికల్ ఎడ్యు కేషన్ టీచర్స్ అసోసియేషన్ బాధ్యులతోపాటు ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్స్ కుమారస్వామి, అఫ్జల్, అస్లాం, సుమన్ వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్స్ పాల్గొన్నారు.

## కేయూ పురోగతికి ప్రతీ ఒక్కరూ భాగస్వాములై ముందుకు సాగాలి

**- కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి**

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 1 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ పురోగతిలో బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు సహా ప్రతి ఒక్కరూ భాగస్వాములై ముందుకు సాగాలని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తనను మర్యాదపూర్వకంగా కలిసిన ఉద్యోగులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ, గోల్డెన్ జూబిలీ సంవత్సరంలో అడుగిడుతున్న విశ్వవిద్యాలయ కీర్తి, ప్రతిష్టలను మరింతగా పెంచే దిశగా ప్రతీఒక్కరూ ముందు వరుసలో నిలిచి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉద్యోగుల నుంచి వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం పుష్పగుచ్ఛాలను ఆయన స్వీకరించారు.

# దళితులకు సంబంధించి ఎలాంటి అసైన్డ్‌భూమి ఆక్రమించలేదు

**- నిరాధారమైన ఆరోపణలు..**
**- 10సర్వేనంబర్ మొత్తం సర్వేచేసి బాధితదళితులకు న్యాయం చేయాలి**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : దళితులకు సంబంధించినటువంటి ఎలాంటి అసైన్డ్ భూమిని తాము ఆక్రమించలేదని, ఇది నిరాధారమైన ఆరోపణలు, అవాస్తవమని కొత్త స్వరూపరాణి తెలిపారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొత్త స్వరూపారాణి మాట్లాడుతూ చౌడారం గ్రామంలోని సర్వేనంబర్ 10లో దళితుల భూమిని ఆక్రమించుకున్నారని చౌడారం గ్రామానికి చెందిన ముక్కస్వామి కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతోపాటు వాట్సప్‌గ్రూపుల్లో మెసేజ్‌లు పెట్టిన ఆరోపణలు అవాస్తవం అన్నారు. తాము ఎటువంటి దళితులకు చెందిన భూమిని ఆక్రమించుకోలేదని, మా పాస్‌బుక్‌లో నమోదు అయిన 1ఎ అసైన్డ్ భూమిని తొలగించాలని పలుమార్లు అధికారులకు విన్నవించామని, ఆ యొక్క ఎకరా భూమికూడా దళితులే సాగు చేసుకుంటున్నారని తెలిపారు. నిరాధారణమైన ఆరోపణల విషయమై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల న్నారు. అసత్య ఆరోపణలు చేస్తూ వాట్సప్ గ్రూపుల్లో మెసేజ్‌లు పెట్టి మా గౌరవ మర్యాదలకు భంగం కలిగించినందుకు వారిపై అధికారులు కఠినచర్యలు తీసుకోవాలన్నారు. 10సర్వేనంబర్ పక్కనే ఉన్నటువంటి మా సొంత భూమిని మాత్రమే గతంలో ప్రభుత్వ సర్వేయర్ ద్వారా సర్వే చేయించుకొని ఫెన్సింగ్ వేసుకుని దానిలో మాత్రమే సాగు చేసుకుంటున్నా మన్నారు. ఐతే 10సర్వే నంబర్ భూ విస్తీర్ణం చాలా పెద్దది అని తెలిపారు. అందులో కొంతమంది వారికి ప్రభుత్వం కేటాయించిన దానికన్నా ఎక్కువ సాగు చేసుకుంటున్న కారణంగా కొంతమంది దళితులకు భూమి లేనటువంటి సమస్యలు ఉన్నట్లు అక్కడ ప్రచారంలో ఉందన్నారు. కాగా, దీనికి మాత్రం మాకు ఏమి సంబంధించనప్పటికీ ప్రభుత్వ అధికారులు మాత్రం స్పందించి 10సర్వే నంబర్ మొత్తం సర్వేచేసి బాధిత దళితులకు న్యాయం చేయాల్సిందిగా కొత్త స్వరూపరాణి తెలియచేశారు.

**- కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదపై మాకు సంబంధంలేదు..: మంద రమేష్**

చౌడారం గ్రామంలోని సర్వే నంబర్ 10లో ఆక్రమణకు గురైందని కొంతమంది కలెక్టర్‌కి ఇచ్చిన ఫిర్యాదు నిరాధారమైన ఆరోపణ. మాకు చట్టబద్ధత కలిగిన భూమిని మేము సాగు చేసుకుంటున్నాము. 10సర్వే నంబర్ అతి చివరన ఉన్న నా నంబర్లు 10/5, 10/6. దానిలో నేను గత 15సంవత్సరాలుగా బోర్ వ్యవసాయం చేసుకుంటున్నాను. మా పొలిమేర గెట్టు ఆనుకొని పక్కనే ఉన్నటువంటి కొత్త దీపక్ రెడ్డి వారి పట్టా భూమిలోనే ఉన్నారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా చీట కోదూరు గ్రామములోని కొత్త దీపక్‌రెడ్డి పై చేస్తున్న ఆరోపణలు అవాస్తవమైనవి. ఈ విషయమై ప్రభుత్వ అధికారులు స్పందించి నిజ నిర్ధారణ చేయాలని కోరుతున్నాము.

# జనగామ వార్త



## జిల్లాప్రజలకు నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



జనగామటౌన్, జనవరి 1 ప్రభాతవార్త : జిల్లా ప్రజలకు నూతన ఆంగ్లసంవత్సరాది శుభాకాంక్షలను కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా గురువారం తెలియజేశారు. ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు, వారి సిబ్బంది కలెక్టర్‌ని కలిసి పేదవిద్యార్థులకు అవసరమగు వస్తువులను కలెక్టర్‌కి అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధిపథంలో నిలిపేందుకు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమపథకాల అమలులో తోడ్పాటు అందిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లాలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**- పోలీసుల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ జిల్లావ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను గురువారం ప్రజలు ఘనంగా నిర్వహించుకోగా మరోవక్క పోలీసులు పకడ్బందీగా డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలు, పట్టణంలోని వార్డులలో నూతనసంవత్సరం సందర్భంగా కేక్‌లు కట్‌చేసి ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. ఆయా మండలాలు గ్రామాల్లోని దేవాలయాలు భక్తుల సందడితో నెలకొన్నాయి. ఈసందర్భంగా ప్రజలు దేవాలయాలలో ప్రత్యేకపూజలు చేశారు. కాగా, పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో భారీఎత్తున పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. రెండు మూడురోజుల ముందు నుంచే డ్రంకెన్ డ్రైవ్‌తనిఖీలు ఏర్పాటు చేస్తామని పోలీస్‌శాఖ ప్రకటించింది. అదేవిధంగా జనగామ జిల్లాకేంద్రంలోని డీసీపీ కార్యాలయంలో డీసీపీ రాజమహేంద్రనాయక్‌ను జిల్లాలోని ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్‌చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో ఏసీపీలు పండరి చేతన్ నితిన్, భీంశర్మ, అంబటినర్సయ్య, సీఐలు సత్యనారాయణరెడ్డి, ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అబ్బయ్య, వేణుతోపాటు ఎస్ఐలు చెన్నకేశవులు, ఎస్‌కె.హమీద్, నరేష్, శ్రావణ్, నవీన్‌కుమార్, వినయ్‌కుమార్, సృజన్, లక్ష్మీ, శ్రీదేవి తోపాటు పలువురు ఎస్ఐలు డీసీపీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు.

**- బచ్చన్నపేట మండలంలో..:**

బచ్చన్నపేట మండలంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. రంగురంగుల రంగవల్లులు, రకరకాల పూరేకలతో ఇళ్ళముంగిట, దుకాణాల వాకిట ముత్యాల ముగ్గులు ఏర్పాటు చేసి, 2026నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. అర్ధరాత్రి 12గంటల నుండి యువతి, యువకులు, అపార్ట్మెంట్ల వద్ద కుటుంబాలు, కేక్ కటింగ్‌లతో, డాన్సులు, కేరింతలతో ఉల్లాసంగా ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకున్నారు. తెల్లవారుజాము నుండి దేవాలయాలు యాత్రికులతో కిటకిటలాడాయి. కార్యాలయాలలో అధికారులు, పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రతీఒక్కరు నూతనసంవత్సర వేడుకలలో పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో సర్పంచ్‌లకు, కార్యదర్శులకు గ్రామప్రజలు, మండల స్థాయి అధికారులకు గ్రామాధికారులు పుష్పగుచ్ఛాలు అందించారు. పలు కార్యాలయాలలో ప్రజలకు చాక్లెట్లు పంపిణీ చేశారు.

## ఎమ్మెల్యేకు న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపిన శ్రీధర్‌రావు



చిల్పూరు, జనవరి 1 ప్రభాతవార్త : చిల్పూర్ మండలం శ్రీబుగులు వెంకటేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ పొట్లపెల్లి శ్రీధర్‌రావు గురువారం నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా శ్రీధర్‌రావు మాట్లాడుతూ ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యలతో బుగులు వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రతీఒక్కరికి ఉండలని తెలియచేశారు. కార్యక్రమంలో దేవాలయ డైరెక్టర్లు, పార్టీ నాయకులు, మండలనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యేపల్లా



జనగామటౌన్, జనవరి 1 ప్రభాతవార్త : జనగామ జిల్లాకేంద్రంలోని రెడ్డి జేఏసీ జిల్లా అధ్యక్షులు చాడ వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చెరుకు మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి రెడ్డి జేఏసీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పల్లా రాజేశ్వర్‌రెడ్డి రెడ్డి జేఏసీ నాయకులతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా రెడ్డి జేఏసీ అధ్యక్షులు చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్డి కార్పోరేషన్‌కు ఫండ్ కేటాయించాలని, అలాగే రైతు సంక్షేమంకోసం కరెంట్‌షాక్ ద్వారా గానీ, పాముకాటు ద్వారా మరణించిన రైతులకు రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, 50సంవత్సరాలు నిండిన రైతులకు పెన్షన్ ఇచ్చేలా కృషిచేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో అన్నిమండలాల అధ్యక్ష, కార్యదర్శులు కలిసి జిల్లా కార్యవర్గంతోపాటు మహిళా కార్యవర్గంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జనగాం సోమిరెడ్డి, ఆరుట్ల నర్సింహారెడ్డి, బొడిగం వెంకట్‌రెడ్డి, మహిళా ప్రతినిధులు వేమల్ల పద్మ, చొల్లేటి వనజ, నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌ను సన్మానించిన అంగన్వాడీ టీచర్లు



రఘునాథపల్లి, జనవరి 1 ప్రభాతవార్త : ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన కుసుంబాయితండా నూతన సర్పంచ్ ని గురువారం అంగన్వాడీ టీచర్ అంగన్వాడి సెంటర్లో గ్రామ సర్పంచ్ కొర్ర స్వరూప రాజేందర్ నాయక్‌ను సన్మానం చేశారు. ఈసందర్భంగా అంగన్వాడీ టీచర్ మూడ్ లలిత, సిబ్బంది, ఆశావర్కర్ తదితరులు గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## పల్లాకు శుభాకాంక్షలు తెలిపిన సోమయ్యకుంట తండావాసులు



రఘునాథపల్లి, జనవరి 1 ప్రభాతవార్త : రఘునాథపల్లి మండలంలోని సోమయ్యకుంట తండా బిఆర్ఎస్ శ్రేణులు గురువారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు కేతావత్ సంతోష్ నాయక్, కేతవత్ ఖంద్యానాయక్, కేతవత్ రెడ్డి నాయక్, ధరావత్ సోమన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు

**నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త**

పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా అయ్యప్పకి ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పడిపూజ మహోత్సవం ఏర్పాటు చేయగా దివ్య పడిపూజ పుష్పాభిషేకం అన్నదాతలుగా రేవూరి సునంద ప్రకాష్ రెడ్డి పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు, రేవూరి హారిక వెంకటరమణారెడ్డి పుష్పాభిషేక దాతలు శింగిరికొండ అరుణ రామ్‌రాజ్, పల్లెర్ల రఘుగ్య అరుణ్ బాబు, కొప్పు సుమతి సుధాకర్, ముత్యాల లక్ష్మి వీరస్వామి, కీర్తిశేషులు వలబోజు నారాయణ, వీరలక్ష్మి జ్ఞాపకార్థం వెంకటాద్రి ఉమాదేవి కొంపెల్లి రజిత రాంబాబు దంపతుల మనవడు మోక్షిత్ జన్మదినం లు ఆలయం నుండి నూతన వస్త్రాలు స్వీకరించి స్వామివారి పంచలోహ విగ్రహాన్ని పదినెట్టాంబడి పై ఆశిన్నం చేయగా ప్రధాన అర్చకులు దేవిశ్ మిశ్రా బృందం చే తాంత్రిక



పూజ విధానంలో పూజలు నిర్వహించగా 18 కళాశాలపై పసుపు కుంకుమ పుష్పాలు హారతులతో ఘనంగా పూజలు నిర్వహించగా స్వామివారి పంచలోహ విగ్రహానికి పల్లకి సేవ ఏర్పాటులో దాతలు భక్తులు అంగరంగ వైభవంగా భజన మండలి కీర్తనలతో ఆలయం కిక్కిరిసిపోగా దాతలు శిరస్సుపై స్వామివారి నైవేద్యాన్ని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ స్వామివారి పంచలహ విగ్రహానికి సమర్పించగా మహా అన్నా ప్రసాద వితరణ మాలదార స్వాములకు భక్తులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, స్థల దాతలు దాతలు అన్నదాతలు పలు వ్యాపార వాణిజ్య రంగా అధిపతులు విద్యాసంస్థలు పలు వివిధ సంఘాల అసోసియేషన్స్ తండా గ్రామాల నుండి వివిధ దేశా విదేశాల అయ్యప్ప స్వామి భక్తులు మాదారాపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, ఇరుకుల్లా వీరేశలింగం, దోమకుంట్ల సదానందం, వంగేటి గోవర్ధన్, వంగేటి కిషోర్‌కుమార్, దుబ్బ రమేష్, చిలువేరు వెంకటరాజ్యం, బండారుపల్లి చెంచారావు, మాదాపూర్ రవీందర్, శ్రీరాముల శంకరయ్య, మిడిదొడ్డి బాబురావు, పెన్నా రామనందం, వదినేపల్లి వెంకటేశ్వర్లు, చెక్కిలం కృష్ణమూర్తి, పాలకుర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దికి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

**నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త**

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట ప్రాంత ప్రజలు నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో, సిరిసంపదలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అనుబంధ రాష్ట్ర రైతు సమన్వయ సమితి డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిపి నల్ల మనోహర్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు డాక్టర్ లెక్కల విద్య సాగర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ, రూరల్ మండలం మాజీ




అధ్యక్షులు నామాల సత్యనారాయణ, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు, పట్టణ కార్యదర్శి వెన్నుముద్దుల శ్రీధర్ రెడ్డి, మండల మాజీ అధ్యక్షులు మచ్చిక నరసయ్య, మాజీ కౌన్సిలర్లు మండల శ్రీనివాస్ ,నాగిశెట్టి ప్రసాద్, శివరాత్రి స్వామి, పి. వెంకటేశ్వర్లు, బి.చంద్రమోళి,దీ సదానందం, సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రావుల సతీష్, పెండ్యాల యాదగిరి, పట్టణ నాయకులు చుక్కా అనిల్, మంద ప్రసాద్ పాలడుగుల రమేష్, సాలయ్య దోమ్మటి సంతోష్, విలీన గ్రామాల నాయకులు కే కుమారస్వామి రాంప్రసాద్ రూరల్ కార్యదర్శి నరసింహా రాములు పాల్గొన్నారు.

# చీకట్లో ట్రీట్మెంట్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్వాకం

**నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు చీకట్లోనే ఓ వ్యక్తికి చికిత్స నిర్వహించిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. డివిజన్లోని నెక్కొండ మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తికి తలకు గాయం కావడంతో చికిత్స నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చాడు. దీంతో వైద్యులు గాయానికి కుట్లు వేస్తున్న క్రమంలో కరెంటు పోయింది. వైద్యులు మాత్రం సెల్ ఫోన్ ఆన్ చేసి చీకట్లోనే కుట్లు వేశారు. కరెంటు పోయిన సమయంలో జనరేటర్ వేయకుండా చీకట్లోనే ట్రీట్మెంట్ చేయడం



హాస్యాస్పదంగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉండగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులతో పాటు సిబ్బంది సైతం రోగుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తూ సరైన చికిత్సలు చేయడం లేదని పలువురు వాపోతున్నారు. చిన్న చికిత్సకు సైతం వరంగల్ ఎంజీఎం కు పోవాలని ఉచిత సలహాలు ఇస్తూ రోగులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు రోగులు తెలిపారు. మూడు రోజుల క్రితం నర్సంపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స కోసం పోగా వైద్య సేవలు అందించాల్సిన సిబ్బంది ఆ రోగి పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తూ ఇదేమైనా ఇది ఆసుపత్రా ధర్మసత్రం అనుకుంటున్నారా వరంగల్ కు పొమ్మంటే ఎందుకు పోవడం లేదని చీదరించుకున్న సంఘటన సైతం జరిగింది. రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి సరైన వైద్యం అందించాల్సిన సిబ్బంది ఇష్ట రాజ్యాంగా వ్యవహరించడం సరికాదని పలువురు విమర్శిస్తున్నారు.

## ప్రశాంతంగా న్యూ ఇయర్ వేడుకలు

**నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం డివిజన్ వ్యాప్తంగా వేడుకలను ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకున్నారు. 31 రాత్రి యువకులు ఫుల్ జోష్ లో ఎంజాయ్ చేయగా కొంతమంది ఇళ్లలోనే కేకులు కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు నర్సంపేట పట్టణంతో పాటు మండల కేంద్రాలు, గ్రామాలలో పెట్రోలింగ్ చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. చిన్న పెద్దతోపాటు యువకులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.






## ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు



**నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో యందు సడక్ సురక్ష జీవన్ రక్ష అనే నినాదంతో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నర్సంపేట సర్కిల్ ఇనిస్పెక్టర్ రఘుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో డ్రైవర్లు జాగ్రత్తలు పాటించుకుంటూ డ్రైవింగ్ చేయాలని వారు కోరారు. డ్రైవర్ వేముల రవిని ప్రశంసా పత్రం, శాలువాతో సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, సూపర్వైజర్లు,గ్యారజ్ స్టాఫ్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ వీరా రెడ్డి, డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం

**నల్లబెల్లి, జనవరి 1, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్యవైశ్యులకుల దేవత వాసవి కన్యకా పరమేశ్వరి కొలువై ఉన్న పెనుగొండ క్షేత్రానికి వాసవి పెనుగొండ అని నామకరణం చేసి అమలు పరచడం హర్షనీయమని ఆర్యవైశ్య సంఘం నల్లబెల్లి మండల అధ్యక్షుడు నీలా వెంకటేశ్వర్లు గుప్తా పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో పాటు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లు అసెంబ్లీలో ఏకాభిప్రాయ తీర్మానం చేసి పెనుగొండ క్షేత్రాన్ని వాసవి పెనుగొండ పట్టణంగా పేర్కొంటూ అమలు పరచడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా అక్కడి ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి లకు సహకరించిన మంత్రివర్గానికి ఎమ్మెల్యేలకు నల్లబెల్లి మండల ఆర్యవైశ్య సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

**నల్లబెల్లి, జనవరి 1, ప్రభాతవార్త**

మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన యాదండ్ల చిన్న



కొమురయ్య ఇటీవల పాముకాటుతో మృతి చెందడంతో ఆ మృతుని చిన్ననాటి199293 పదవ తరగతి మిత్రులు రూ.26011/ ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. ముందుగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాట సానుభూతిని తెలియజేయడంతో పాటు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కస్తూరి విజయలక్ష్మి రవీందర్. తోపాటు బాల్యమిత్రులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం (లెంకాలపల్లి) ఇదే గ్రామానికి చెందిన గుండె గోపాల్ రావు తండ్రి సాంబరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని సైతం గోపాల్ రావు ఎస్ఎస్సి బ్యాచ్ స్నేహితులు పరామర్శించడంతోపాటు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఉత్పత్తి లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలి

**భూపాలపల్లి ఏరియా జీఎం రాజేశ్వర్‌రెడ్డి**

భూపాలపల్లి, జనవరి01, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలో ఉత్పత్తి లక్ష్యాల సాధన కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి కోరారు. గురువారం సింగరేణి కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు సింగరేణి కార్మిక కుటుంబాలు, కార్మిక సంఘాల నాయకులు, అధికారులకు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలోని గనులు గత డిసెంబర్ మాసంలో 65శాతం బొగ్గును ఉత్పత్తి చేయటం జరిగిందని, 4.51




లక్షల టన్నుల లక్ష్యంకు 2.95 లక్షల టన్నులను వెలికితీయగా అందులో బొగ్గు రవాణా సైతం 64 శాతం చేశామన్నారు. ఓవర్‌బర్డెన్ కేటికే ఓసీపీ 02, 03 గనులలో 36.48 లక్షల టన్నుల క్యూబిక్ మీటర్లు వెలికితీయాల్సి ఉండగా 51.50 శాతం సాధించామన్నారు. అదే విధంగా గత నెలలో కేటికే 1లో 22100కు 16107, కేటికే 5లో 26500కు 13630, కేటికే 6లో 15400కు 5210, కేటికే 8లో 37500కు 16914, కేటికే ఓసీపీ 02లో 150000కు 161330, కేటికే ఓసీపీ 03లో 200000కు 81846 టన్నులు ఉత్పత్తి జరిగిందని వెల్లడించారు. జనవరి మాసంలో 4.45 లక్షల టన్నులు ఉత్పత్తి చేయాల్సి ఉందని, ప్రతి ఉద్యోగి వారికి కేటాయించిన సమయంను వృధా చేయకుండా సమయపాలన పాటించి 8 గంటల పాటు పనిచేసి లక్ష్యంను చేరుకునేందుకు సహకరించాలన్నారు. ఎస్‌డిఎల్ యంత్రాల పనిగంటలను పెంచటం కోసం కృషి జరుగుతుందని, రక్షణతో కూడిన ఉత్పత్తి కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్‌ఓటుజిఎం కవీంద్ర, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఘనంగా మారోజు వీరన్న 64వ జయంతి

భూపాలపల్లి, జనవరి01, ప్రభాతవార్త



తెలంగాణ రాజ్యాధికార పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆధ్వర్యంలో మారోజు వీరన్న 64వ వర్ధంతి నిర్వహించారు. పట్టణంలో జరిగిన ఈ కార్యక్రమంకు జిల్లా అధ్యక్షుడు రవిపటేల్ హాజరై జయంతి కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారోజు వీరన్న గళం, ఆట పాటలతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడటం జరిగిందన్నారు. వీరన్న ఆశయాలను కొనసాగిద్దామని, బహుజనులకు రాజ్యాధికారం దిశగా పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రణయ్‌రాజ్, జినుకల శ్రీను, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సిరిశెట్టి సంకీర్త్‌ను రవిపటేల్ మర్యాద పూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## గని కార్మికులకు ఎస్ ఎల్ పి ప్రమోషన్లు పంపిణీ

భూపాలపల్లి, జనవరి 01, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5 ఇన్‌క్లైన్‌లో 61 మంది ఉద్యోగులకు సర్వీస్ లింక్డ్ ప్రమోషన్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. భూగర్భంలో 7 సంవత్సరాలు, ఉపరితలంలో 8 సంవత్సరాలు సేవ పూర్తి చేసిన అర్హత కలిగిన 61 మంది ఉద్యోగులకు యాజమాన్యం సర్వీస్ లింక్డ్ ప్రమోషన్ ఉత్తర్వులను జారీ చేసింది.ఈ కార్యక్రమంలో ఎం. తిరుపతి, ఏజెంట్ – కేటికే 1 గ్రూప్, మాచర్ల రమేష్ గని మేనేజర్ – కేటికే 5 ఇన్‌క్లైన్ పాల్గొని ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు దోర్నాల తిరుపతి, గట్టు రాజు, అధికారులు ఉద్యోగులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన యాజమాన్యం, ఉద్యోగుల కృషి, అంకితభావాన్ని ప్రశంసిస్తూ, సర్వీస్ లింక్డ్ ప్రమోషన్లు ఉద్యోగుల ఉత్సాహాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. యూనియన్ నాయకులు ఎస్ ఎల్ పి ఉత్తర్వుల జారీపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఉద్యోగుల సంక్షేమం మరియు అభివృద్ధికి యాజమాన్యం చూపుతున్న సహకారాన్ని అభినందించారు. ఎస్ ఎల్ పి ఉత్తర్వులు పొందిన ఉద్యోగులు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా మరింత బాధ్యతతో మరియు నిబద్ధతతో పనిచేస్తామని తెలిపారు.

## జిల్లా ఎస్పీ సంకీర్త్ ను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మెన్

భూపాలపల్లి, జనవరి01, ప్రభాతవార్త



నూతనంగా విచ్చేసిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సంకీర్త్ ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండ్ర యువసేన నాయకులు శ్రీకాంత్ పటేల్ ,రాజు మరియు తదితరులు పాల్గొన్నారు

## టిఆర్‌పిఎస్ మండల అధ్యక్షులుగా రామకృష్ణ

గణపురం (భూపాలపల్లి), జనవరి 01, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులుగా పాసికంటి రామకృష్ణను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ సూచనల మేరకు గణపురం మండల అధ్యక్షులుగా రామకృష్ణను నియమించడం జరిగిందని ఈ నియామకం వెంటనే అమలులోకి వస్తుందని తెలిపారు.

## ఘనంగా న్యూఇయర్ వేడుకలు

మొగుళ్లపల్లి, జనవరి1, ప్రభాత వార్త:



మండలంలోని పలు గ్రామాల్లో న్యూఇయర్ వేడుకలను యువతీ యువకులు ఘనంగా జరుపు కున్నారు. బుధవారం రాత్రి పాత సంవత్సరానికి గుడ్బై చెప్పుతూ ... కొత్త సంవత్సరానికి ఆనందోత్సాహంతో స్వాగతం పలికారు. మండంలోని పలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద యువకులు కేక్ లు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు...ఇంటి ముందు న్యూయర్ అని ముగ్గులు వేసి న్యూయర్లు స్వాగతం పలికారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో గురువారం కేక్ కట్ చేసి న్యూయర్ వేడుకలు చేసుకున్నారు,సూపరిడెంట్ జూనియర్ అసిసిస్టెంట్ పంచాయతి కార్యదర్శులు మరియు ఈ పంచాయతి కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి పత్రం

భూపాలపల్లి, జనవరి 01, ప్రభాతవార్త



ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు భూపాలపల్లి బృందం తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఐ ఎన్ టి యు సి మహిళా విభాగం అధ్యక్షురాలు మద్దినేని శేషారత్నం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి, నర్సింగ్ స్టాఫ్ డెసిగ్నేషన్ చేంజ్ అంశానికి సంబంధించి ఒక మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, ఈ అంశంపై సంబంధిత సి అండ్ ఎండీ గారితో మరియు డైరెక్టర్ తో చర్చించి, నర్సింగ్ సిబ్బందికి డెసిగ్నేషన్ చేంజ్ ప్రక్రియను చేపడతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి రమేష్ , బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ హుస్సేన్, బొడ్డు అశోక్ , సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జోగు బుచ్చయ్య , సెంట్రల్ జనరల్ సెక్రటరీ రాజేందర్ , యూత్ ప్రెసిడెంట్ అరుముల్లా రాజు , ఏరియా హాస్పిటల్ పిట్ సెక్రటరీ మెహబూబా , బ్రాంచ్ సెక్రటరీ శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొని మెమోరాండం సమర్పించారు. నర్సింగ్ సిబ్బంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో మంత్రి చూపిన స్పందనకు ఐ ఎన్ టి యు సి భూపాలపల్లి బృందం కృతజ్ఞతలు తెలియజేస్తూ, త్వరలో సానుకూల నిర్ణయం వెలువడుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేసింది.

## ప్రమాదాల నివారణకు సహకరించాలి

భూపాలపల్లి, జనవరి 01, ప్రభాతవార్త



ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందు జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని కోరారు. భూపాలపల్లి డిపోలో రోడ్ సేఫ్టీ మంత్ – 2026 ప్రారంభ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సంధాని ముఖ్య అతిథిగా హాజరై డిపో ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత యొక్క ప్రాముఖ్యతను వివరించి, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు.ప్రయాణికుల భద్రతతో పాటు తమ స్వంత భద్రత కోసం డ్రైవర్లు మరియు కండక్టర్లు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించడంలో అవగాహన మరియు క్రమశిక్షణ ఎంతో కీలకమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో ఏ.ఎం.టి. అమృత , ఇతర అధికారులు, డిపో సిబ్బంది పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకున్నారు.

## గని కార్మికులకు ఎస్ఎల్‌పి ప్రమోషన్లు పంపిణీ



భూపాలపల్లి, జనవరి 01, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5 ఇన్‌క్లైన్‌లో 61 మంది ఉద్యోగులకు సర్వీస్ లింక్డ్ ప్రమోషన్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. భూగర్భంలో 7 సంవత్సరాలు, ఉపరితలంలో 8 సంవత్సరాలు సేవ పూర్తి చేసిన అర్హత కలిగిన 61 మంది ఉద్యోగులకు యాజమాన్యం సర్వీస్ లింక్డ్ ప్రమోషన్ ఉత్తర్వులను జారీ చేసింది.ఈ కార్యక్రమంలో ఎం. తిరుపతి, ఏజెంట్ – కేటికే 1 గ్రూప్, మాచర్ల రమేష్ గని మేనేజర్ – కేటికే 5 ఇన్‌క్లైన్ పాల్గొని ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు దోర్నాల తిరుపతి, గట్టు రాజు, అధికారులు ఉద్యోగులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన యాజమాన్యం, ఉద్యోగుల కృషి, అంకితభావాన్ని ప్రశంసిస్తూ, సర్వీస్ లింక్డ్ ప్రమోషన్లు ఉద్యోగుల ఉత్సాహాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. యూనియన్ నాయకులు ఎస్ ఎల్ పి ఉత్తర్వుల జారీపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఉద్యోగుల సంక్షేమం మరియు అభివృద్ధికి యాజమాన్యం చూపుతున్న సహకారాన్ని అభినందించారు. ఎస్ ఎల్ పి ఉత్తర్వులు పొందిన ఉద్యోగులు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా మరింత బాధ్యతతో మరియు నిబద్ధతతో పనిచేస్తామని తెలిపారు.

# వృత్తి ఉపాధికి ఆర్థిక చేయూత

**గార్ల, జనవరి1, ప్రభాతవార్త:**

అనారోగ్యం భారిన పడి కోలుకొని డ్రైవర్‌గా దూర ప్రయాణం చేయలేని స్థితిలో ఉన్న కుటుంబ యజామానికి గణేష్ యువసేన స్వచ్ఛంద సేవా నిధి వృత్తి ఉపాధికి ఆర్థిక చేయూత అందించడం అభినందనీయం అని గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతిహతిరాంనాయక్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డిలు అన్నారు. గురువారం స్థానిక వర్తకసంఘం భవన్‌లో గణేష్ యువసేన ఆధ్వర్యంలో



సేవానిధి వార్షికోత్సవ వేడుకల్లో వారు పాల్గొని కేక్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా నిధిని స్థాపించి సమాజ సేవ కార్యక్రమాల్లో ఎన్నో కుటుంబాలకు బాసటగా నిలుస్తూ భవిష్యత్తు తరాలకు, యువతకు కమిటీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. సేవా నిధి ద్వారా ఖమ్మం పట్టణానికి చెందిన పాయం కిషన్‌రావు గొంతుక్యాన్సర్ బారినపడి కొలుకొని దూర ప్రయాణానికి శరీరం సహకరించకపోవడంతో ఆర్థికంగా సహకరించి ఆటో కొనుగోలు చేసి జీవన ఉపాధి కల్పించి అండగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రావు కుటుంబం గణేష్ యువసేన కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, యువత పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## సెల్‌షాప్ ఓపినింగ్‌లో పాల్గొన్న సర్పంచ్

**బయ్యారం, జనవరి1, ప్రభాతవార్త:**



బయ్యారం మండలకేంద్రంలో మెయిన్‌రోడ్డులో నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక అంబేద్కర్ కాలనీకి చెందిన ప్రశాంత్ నెలకొల్పగా ముఖ్య అతిధిగా బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బయ్యారం జిల్లా కార్యదర్శి వీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు, అజయ్, సరిత, జనార్ధన్, వెంకటేశ్వర్లు, నారాయణ, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, భవాని, శ్రీనివాస్, ప్రమోద్‌రెడ్డి, లింగయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ యుసిఎల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**గార్ల, జనవరి1, ప్రభాతవార్త:**

పట్టణంలోని స్థానిక పోస్టాఫీస్ రోడ్‌లోని సిఎస్‌సి సేవా కేంద్రం ద్వారా ఆధార్ సవరణ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పార్వతిహతిరాం అన్నారు. గురువారం కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ మండల ప్రజలు ప్రస్తుతం ఆధార్ సవరణల కోసం డోర్నకల్, మహబూబాబాద్, ఖమ్మం వంటి ప్రాంతాలకు వెళ్లి వ్యయ ప్రయాసలకు లోనవుతు సమయం వృధా చేసుకోకుండా గార్లలో సిఎస్‌సి ఆధార్ యుసిఎల్ కేంద్రం సేవలు వినియోగించుకోవాలన్నారు. సిఎస్‌సి ఆధార్ యుసిఎల్ సేవా నిర్వహకుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ యుసిఎల్ కేంద్రంలో ఆధార్‌కు ఫొన్ నెంబర్ లింక్, ఆధార్ అడ్రస్ చిరునామ, ఆధార్ యాక్టివిటి, ఆధార్‌లో పేరు మార్పులు, అధార్ అప్‌డేట్ వంటి సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బాబురావు, జ్యోతిశంకర్, నాగరాజు, దేవెందర్, హరి, దేవ తదితరులు పాల్గొన్నారు.



## భక్తిగా 41పర్యాయాలు హనుమాన్ చాలీసా

**గార్ల, జనవరి1, ప్రభాతవార్త:**



మండలకేంద్రంలోని లక్ష్మినారాయణ స్వామి ఆలయంలో శ్రీరామభక్తజన మండలి ఆధ్వర్యంలో 41పర్యాయాలు హనుమాన్ చాలీసా భక్తిగా నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా గురువారం ఆలయంలో అర్చకులు కాండూరి లక్ష్మినారాయణచార్యులు స్వామివారికి, అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహించి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామికి తమలపాకులు హనుమాన్ రంగు కుంకుమతో ప్రత్యేకంగా అలంకరించి పండ్లు, పూలు సమర్పించి వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులచే శ్రీరామ భక్త జనమండలి జక్కుల పాండురంగారావు, భక్తులు 41పర్యాయాలు హనుమాన్ చాలీసా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో జక్కుల పాండురంగారావు, వెంకటేశ్వర్లు, రమాదేవి, కనకమ్మ, మాణిక్యమ్మ, కవిత, పార్వతి, ఉమ, రమేష్‌బాబు, రాంబాబు, వేణుగోపాల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గార్లలో మాజీ ఎంపి కవిత జన్మదిన వేడుకలు

**గార్ల, జనవరి1, ప్రభాతవార్త:**



గార్ల బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపి మాలోతు కవిత జన్మదిన వేడుకలను మండలపార్టీ అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. మురళి, బాలు, రాధ, కొండలరావు, శ్రీనివాస్, యాకుబ్‌పాషా, వెంకట్, నర్సింహ, యాకుబ్‌పాషా, రమేష్, రాకేష్, గణేష్, లక్‌పతి, కిరణ్, లక్ష్మారెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌షాప్‌ను ప్రారంభించిన మాజీ సొసైటి చైర్మన్

**బయ్యారం, జనవరి1, ప్రభాతవార్త:**



బయ్యారం మండలకేంద్రంలోని ప్రశాంత్ సెల్‌వరల్డ్ సెల్‌షాప్‌ను బయ్యారం సొసైటి మాజీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. అంబేద్కర్ కాలనీకి చెందిన ప్రశాంత్ సెల్‌షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా మధుకర్‌రెడ్డి హాజరై రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్‌రెడ్డి, సూరం సుధాకర్‌రెడ్డి, అంగిరేకుల నాగేశ్వర్‌రావు, వెంకటపతి, నర్సయ్య, ఉపేందర్, వెంకన్న, పొతురాజు, అలెగ్జాండర్, ప్రశాంత్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## తుడుం రామయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**బయ్యారం, జనవరి1, ప్రభాతవార్త:**



పేద ప్రజల కోసం అవిశ్రాంతంగా పోరాడిన తుడుం రామయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి నాయకులు రామగిరి బిక్షం, తుడుం వీరభద్రంలు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోపిడి వ్యవస్థ నిర్మూలించాలనే లక్ష్యంతో పేద ప్రజలను, యువకులను చైతన్యపరుస్తూ సమాజ మార్పు కోసం నిరంతరం పనిచేసే వారని ఓర్వలేని కొంతమంది అరాచకవాదులు ఆయనను హత్య చేయడం పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో ఏపూరి వీరభద్రం, నేతకాని రాకేష్, నాగేశ్వర్‌రావు, సంఘన్న, ఐలయనయ, యుగంధర్, మహేష్, రమేష్, శ్రీను, శేషు, లక్ష్మినారాయణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాటిచెట్టు పైనుండి పడి గీత కార్మికుని మృతి

**బయ్యారం, జనవరి1, ప్రభాతవార్త:**



తాటిచెట్టు పై నుండి జారిపడి గీత కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం బయ్యారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితె స్థానిక కాకతీయ నగర్‌కు చెందిన ఆకుల కనకయ్య రోజు మాదిరిగానే కప్పల బండ సమీపంలో తాడిచెట్టు ఎక్కి కల్లు గీసే సందర్భంలో మోకుజారి కింద పడి తీవ్ర గాయాలు కావడంతో 108అంబులెన్స్‌లో మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

## ముగిసిన 44వ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలు.

పర్వతగిరి, జనవరి 1, ప్రభాతవార్త

ప్రకటించిన షూటింగ్ బాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య గత మూడు రోజులుగా కొనసాగుతున్నటువంటి అన్నారం పల్లవి మోడల్ పాఠశాలలో జరుగుతున్న 44వ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడోత్సవాలు ముగిసినట్లుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య తెలిపారు. 1200 మంది క్రీడాకారులు పాల్గొన ఈ పోటీలలో సుమారు 100 మంది టెక్నికల్ సహాయకులు సేవలందించారు. మహిళ విభాగంలో మొదటి స్థానం నల్గొండ జట్టు గెలువగా రెండవ స్థానంలో మహబాద్ టీమ్ మూడవ స్థానంలో నారాయణపేట టీమ్ సాధించారు. పురుషుల విభాగంలో మొదటి స్థానం యాదాద్రి భువనగిరి జట్టు విజయం సాధించిగ రెండవ స్థానం



సంగారెడ్డి, మూడవ స్థానం హైదరాబాద్ జట్టు నిలిచారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు మహారాష్ట్రలో జరగబోయే జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారుచివరి రోజున స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు క్రీడాలను సందర్శించి విన్నర్, రన్నర్ క్రీడాకారులను షిల్డ్ బహుమతి అందజేసి అభినందించారు. సుమారుగా 1000 మంది క్రీడాకారులు ఈ యొక్క పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన వారికి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జరిగినటువంటి ఈ యొక్క పోటీలలో క్రీడాకారులు తమ అత్యుత్తమమైనటువంటి ప్రతిభను కనబరిచిన వారికి భవిష్యత్తులో మంచి అవకాశాలు అందిపుచుకోవాలని కోరారు. షూటింగ్ బాల్ అనే క్రీడకు భారతదేశంలో అన్ని సెంట్రల్ డిపార్టుమెంటులో ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ యొక్క క్రీడను తెలంగాణ రాష్ట్రంలో ఇంప్రూవ్మెంట్ చేసినట్లయితే తెలంగాణ క్రీడాకారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. గెలుపోటములు సహజమని ప్రతి ఒక్క క్రీడాకారుడు ప్రతిభను ఆధారంగా చేసుకొని గెలుపు ఓటలను సమానస్ఫూర్తితో తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. వైభవోపేతంగా జరిగినటువంటి ఈ యొక్క క్రీడలు అన్నారం గ్రామానికి శోభా తెచ్చినట్టు తెలిపారు. ఇంత మారుమూల గ్రామమైనప్పటికీ పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భోజనానికి వసతులు పాఠశాల యాజమాన్యం ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, స్థానిక గ్రామ సర్పంచ్ గాడిపెల్లి మహేందర్, పాఠశాల చైర్మన్ రాచకొండ అశోక చారి, వైస్ చైర్మన్ శ్రీనివాస్,డైరెక్టర్లు గంజి మహేందర్, కోటగిరి రమేష్, క్రీడా ఇంచార్జ్, ఎచ్ఓడి ఆకుల రాజు, ఏఓ బైరీ అశోక్ వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రశాంత్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, సిబ్బంది తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన సంగెం మండల నాయకులు

సంగెం, జనవరి 1, ప్రభాతవార్త

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సంగెం మండల కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కందకట్ల నరహరి ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ని కలిసి పూల బోకెను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి వారు ఇచ్చిన శుభాకాంక్షలను ఆకాంక్షిస్తూ గత సంవత్సరము గడిచిన జ్ఞాపకాలను స్మృతి గతులను స్మరించి కొత్త సంవత్సరానికి కొత్త పుంతలతో నాంది పలుకుతూ నియోజకవర్గంలోని ప్రతి కుటుంబము ఒక కొత్త ఒరవడితో పులకించి పోవాలని ఆయన పరకాల నియోజకవర్గ ప్రజలకు ఈ సందర్భంగా తెలియజేశారు. గడిచిన సంవత్సరాల్లో ఏమి చేశామనే అంశాన్ని నెమరు వేసుకోకుండా ఇప్పుడు ఏం చేయబోతున్నామని సవాలు తోనే ముందు అడుగు వేస్తే మన జీవితంలో గడిచిన కష్టాలన్నీ తొలగిపోయి ముందు రాబోయే నూతన సంవత్సరాల్లో మన జీవితాలు అన్ని ఎంతో ఆనంద ఉత్సవంతో గడిచి పోతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుమ్మడి హరిబాబు, మునుకుంట్ల కోటేశ్వర్, మాజీ జెడ్పిటిసి గుగులోతు వీరమ్మ, మాజీ సర్పంచ్లు మాజీ సర్పంచ్లు వెంకటయ్య, కే సంపత్, ఉప సర్పంచ్ దండ నరేష్, పి రాజు, ఏం ప్రవీణ్, రాంబాబు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎంపి నిధులతో సిసి రోడ్లు,సోలార్ లైట్లు

### నైనాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం : సర్పంచ్ యాసం రమేష్

నెల్లికుదురు,జనవరి 1, ప్రభాతవార్త

మండలంలోని నైనాల గ్రామంలో మహబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ నిధులు రూ.18.5లక్షలతో గ్రామంలో సిసి రొడ్లతోపాటు ఐమాక్సు లైట్లను ఏర్పాటు చేస్తున్నట్లు స్దానిక సర్పంచ్ యాసం సంధ్యరమేష్ తెలిపారు.గురువారం విలేకరులతో మాట్లాడుతూ... .మహబా



ద్ ఎంపి బలరాం నాయక్ నిధుల నుండి గ్రామంలో కూ.15లక్షలతో సిసిరొడ్డు పనులను,3.5లక్షల వ్యయంతో 2 ఐమాక్సులైట్లను ఏర్పాటు చేసుకొవడం శుభపరిణామంగా బావిస్తున్నామన్నారు.ఎంపి బలరాంనాయక్ ప్రత్యేక చొరవతో గ్రామానికి నిధులివ్వడంతో గ్రామంలో సిసి రొడ్లను నిర్మాణం చేసుకొగలుగుతున్నామని,నిధులను అందచేస్తున్న ఎంపి బలరాం నాయక్కు నైనాల గ్రామం పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.కాగ సిసిరొడ్డు పనులు,ఐమాక్సులైట్ల పనులను గ్రామ ఉపసర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్గౌడ్,మాజీ సర్పంచ్ శ్రీపాల్రెడ్డి,గ్రామశాఖ కాంగ్రేస్ అద్యక్షులు యాసం యాకయ్య,పెరుమాండ్ల జగన్లతో కలిసి కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాగిరి యాకసాయిలు, యాకయ్య,వార్డు సభ్యులు బొడ్డు విజయ్ కుమార్,ఆకుల జ్యోతి, మల్లేష్,బాణాల యాకయ్య,శివార్ల కొంరయ్య,మంద రవి,బొడ్డు సురేష్ల తోపాటు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ కు ఘన సన్మానం...

మహాదేవపూర్, జనవరి 1, ప్రభాతవా

ప్తంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి గెలుపుపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం మంథని పట్టణంలోని రాజగృహాలో నియోజకవర్గంలోని మహదేవ పూర్ మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం గ్రామపంచాయతీ సర్పంచ్ గా విజయం సాధించిన వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి దంపతులను ఆయన శాలువాతో సన్మానించి అభినందించారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో విశ్వాసం నమ్మకం ఉందని తేలిపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పంచాయతీ ఎన్నికలు చెంప పెట్టులాంటివని ఆయన పేర్కొన్నారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే ఘన విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



## తొర్రూరు వార్త

## యూరియా కోసం ఆందోళన చెందనవసరం లేదు

### ఏవో వినయ్ కుమార్

నరసింహుల పేట జనవరి ప్రభాతవార్త



యూరియా కోసం రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు కావలసిన యూరియాను అందిస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ అన్నారు గురువారం మండల కేంద్రంలో రైతు వేదిక కార్యంలో ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతిరోజు యూరియా పంపించడం జరుగుతుందని ఆయన అన్నారు.

## పాలకవర్గం ప్రజల సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి

నరసింహుల పేట జనవరి 1 ప్రభాతవార్త

పాలకవర్గం ప్రజల సహకారంతో కౌసల్య దేవి పల్లి గ్రామాన్ని ఆదర్శంగా



తీర్చిదిద్దానని సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు గురువారం స్థానిక చౌరస్తాలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కేకులు కట్ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉండే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి గుర్తించిన సమస్యల పరిసరిస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవి గ్రామస్తులు విష్ణువర్ధన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సురేష్ మధు చంద్రారెడ్డి నర్సారెడ్డి వెంకటయ్య శ్రీను ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేయాలి

తొర్రూరు డిసెంబర్ 01 ప్రభాతవా

బ్రాహ్మణుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని బోప్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ అన్నారు.బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలో సంఘ సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బ్రాహ్మణ ప్రజాప్రతినిధులను సత్కరించారు.అనంతరం సుధాకర్ మాట్లాడుతూ..... బ్రాహ్మణులు రాజకీయంగా ముందంజలో ఉండటం గర్వకారణమన్నారు. ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన ప్రతినిధులు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. బ్రాహ్మణులు రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించడం అవసరమన్నారు.విదేశాల్లో ఉన్నత చదువులు చదవాలనుకునే ప్రతిభావంతులైన బ్రాహ్మణ విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 100 కోట్లు కేటాయించడం హర్షనీయమన్నారు. ఈ పథకం ద్వారా బ్రాహ్మణ విద్యార్థులు గరిష్ఠంగా రూ.20 లక్షల వరకు బోధన రుసుము (ట్యూషన్ ఫీజు) పొందుతున్నారని తెలిపారు.పేద బ్రాహ్మణులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, ఆరోగ్య కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించాలని కోరారు. దేవాదాయ, ధర్మాదాయ భూములను పరిరక్షి ంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు ఓలేటి వెంకటాచార్యులు, ఓలేటి లక్ష్మణ చార్యులు వెన్నప్ప కృష్ణమోహన్ గోవర్ధన్ రాము పోలపల్లి రమణ నరసింహమూర్తి నాయకులు పాల్గొన్నారు.



## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**కేసముద్రం, జనవరి 1, ప్రభాతవా**

పట్టణంలోని జై కిసాన్ రైతు పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి మార్కెటింగ్ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన



సంవత్సర క్యాలెండర్ ను అధ్యక్షుడు సంకేపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మూల భూలోక రెడ్డి, ప్రధాన కార్యదర్శి గండి శ్రీనివాస్, కోశాధికారి కొమ్మాన్ మహేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు సట్ల శ్రీనివాస్, కర్ర రాంరెడ్డి, బొబ్బిలి మహేందర్ రెడ్డి, కాంతల వెంకటరెడ్డి, సింగపూర్ అనిల్, కంటం స్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం కార్యకలాపాలు, భవిష్యత్ ప్రణాళికలపై చర్చించారు.

## జిల్లా అధికారులను కలిసిన టిజిఓ నాయకులు

**గూడూరు, జనవరి 1, ప్రభాతవార్త**

నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర జిల్లా అధికారులను తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం



జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్టు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు, గూడూరు ఎస్టీఓ మహ్మద్ రఫీ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అడిషనల్ కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పో, ఎస్పీ డాక్టర్ శబరీష్‌లతో పాటు మిగతా అన్ని శాఖల జిల్లా అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తమ సంఘ ప్రతినిధులు కొప్పు ప్రసాద్, వేల్పుల శ్రీనివాస్, డాక్టర్ నరేష్, సోమ్లా, మున్వర్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నట్లు తెలిపారు.

## బావిలో పడి వృద్ధురాలు మృతి

**గూడూరు, జనవరి 1, ప్రభాతవార్త**



నూతన సంవత్సర ప్రారంభ వేళ మండలంలోని సీతానాగారం గ్రామంలో ఓ విశాద సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పానుగంటి సక్కుబాయమ్మ (81) అనే వృద్ధురాలు తమ ఇంటి పక్కనే ఉన్న వ్యవసాయబావిలో పడి మృతి చెందింది. ఆమెకు ఇద్దరు కుమారులు కాగా గత కొన్ని రోజులుగా చిన్న కొడుకు ఇంటి వద్ద ఉంటున్న సక్కుబాయమ్మ రోజు లాగే బుధవారం రాత్రి ఇంట్లో పడుకొని తెల్లవారే సరికి బావిలో శవంగా కనిపించింది. ఈ సంఘటనతో ఆ కుటుంబంలో విశాదం అలుముకుంది. కాగా మృతురాలి కుమారుడు వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి సహకరించాలి

**గూడూరు, జనవరి 1, ప్రభాతవార్త**

గ్రామంలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారం కొరకు నూతన పంచాయతి పాలకవర్గానికి అధికారులు సహకరించాలని మండలంలోని వెంగంపేట సర్పంచ్ జవహర్, ఉపసర్పంచ్ కట్ల విష్ణులు విజ్ఞప్తి చేసారు.



నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా గురువారం వారు మండల అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సంక్షేమం కొరకు పని చేస్తున్న వివిధ శాఖల అధికారులు, శాంతి భద్రతల పరిరక్షణ కొరకు పని చేస్తున్న పోలీసు అధికారులు తమ గ్రామం విషయంలో అన్ని రకాలుగా వారి సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసినట్లు ఉపసర్పంచ్ విష్ణు తెలిపారు. సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, ఎంపిడిఓ సత్యనారాయణ, యూనియన్ బ్యాంక్ మేనేజర్ రవి, ఫోర్డ్ అధికారిని కలిసి ఈ సందర్భంగా శాలువాలతో సన్మానించినట్లు తెలిపారు.




## ఆదివాసీల త్యాగాలు విలువైనవి

**కొత్తగూడ, జనవరి1, ప్రభాతవార్త**

అనేక ఉద్యమాల్లో ఆదివాసీలు త్యాగాలు విలువైనవని తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల రాము అన్నారు. కొత్తగూడ లోని కొమురం బీమ్ విగ్రహం వద్ద తుడుం దెబ్బ, ఆదివాసీ సేన, ఆదివాసీ ఉద్యోగ సంఘం నాయకులు ఖర్సవాన్ పోరాట అమర వీరులకను స్మరించుకొని మోనం పాటించి ఘనంగా నివాళిలు అర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ దేశ స్వాతంత్రం కోసం ఎంతో మంది ఆదివాసీలు పోరాడి



అమరులయ్యారాని, ఆ తర్వాత తమకు ప్రత్యేక ఆదివాసీ రాష్ట్రలు కావాలని సుమారు 50 వేల మంది ఆదివాసీలు బీహార్ ఒరిస్సా రాష్టాల సరిహద్దుల్లో సభ ఏర్పాటు చేసుకున్న సందర్భంలో ఆ సభకు రావలసిన భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు జయపాల్ సింగ్ ముండా రాక ఆలస్యం కావడంతో ఏర్పడిన గందరగోళం నేపథ్యంలో అస్సాం రైఫెల్ పోలీస్ లు ఆదివాసీలపై విచక్షణ రహితంగా కాల్పులకు తెగపడ్డారని, ఈ కాల్పుల్లో వేలాదిమంది ఆదివాసీలు ప్రాణాలు కోల్పోయారన్నారు. మరణించిన ఆదివాసీలకు గుర్తుగా ఆ స్థాలాన్ని ఖర్సవాన్ మృత్తుల సంస్మరణ స్థలంగా మార్చి పార్క్ గా అభివృద్ధి పరిచారన్నారు. ఆదివాసీలు మృతి చెందిన హృదయ విధారక సంఘటన చరిత్రకేక్కకుండా కనుమరుగు చేయడం ఈ దేశాన్ని పాలించే పాలకులు చేస్తున్న కుత్రంత్రమని, అందుకే దేశంలోని ఆదివాసీలు జనవరి 1ని బ్లాక్ డే గా పాటించడం జరుగుతుందన్నారు. ఈ సంఘటన జరిగి నేటికీ 78 ఏళ్ళైనా భారత రాజ్యాంగం లోని 5.6 వ షెడ్యూల్ లో ఉన్న ఆదివాసీలు తమ ప్రాంతంలో స్వయం ప్రతి పత్తి కొరకు ఆదివాసీలు ఇంకా ఎదురు చూస్తూనే ఉన్నారని, అటవీ హక్కుల గుర్తింపు చట్టం అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు అవుతున్న పూర్తి స్థాయిలో ఆదివాసీలకు అటవీ హక్కులపై గుర్తింపు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆదివాసీలకు అటవీ భూములతో పాటు ఉమ్మడి హక్కులను కూడా కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు కుంజా నర్సింగరావు కల్తీ నరేష్ పూణెం సందీప్ మల్లెల సారయ్య వట్టం నిశాంత్ కుంజ సందీప్ కల్తీ సురేందర్ కల్తి వీరస్వామి జజ్జరి శివకృష్ణ గలిగి రాకేష్ గొట్టం సుధాకర్ జజ్జరి కీర్తన్ సాత్వి పాల్గొన్నారు.

## గ్రంథాలయం ప్రారంభం

**గంగారం, జనవరి 1, ప్రభాతవార్త**

గంగారం మండల కేంద్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని గంగారం సర్పంచ్ జెజ్జరి రాము, ఉపసర్పంచ్ వినోద్ కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయం అనేది ఓ చదువుల తల్లిగా భావించి కొత్త కొత్త విషయాలను తెలుసుకునే విదంగా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు బూర్క యాదగిరి, గ్రామ దొర చింత రవి. పటేల్ జెజ్జరి బుమయ్య, అర్రేం భద్రయ్య, సిదబోయిన కాంతారావు, జేజ్జరి నర్సయ్య, జెజ్జరి సమ్మయ్య,, మాజీ ఉపసర్పంచ్ జెజ్జరి నర్సయ్య, పెనక రామయ్య,, పొడుగు బిక్షపతి, చింత రంజిత్,, జెజ్జరి లక్ష్మణరావు, జెజ్జరి శోభ, జెజ్జరి విజయ,,ఈసం క్రిష్ణ,, జెజ్జరి మల్లయ్య, సిద్దబోయిన, సమ్మయ్య, కుంజ సమ్మక్క,, చింత రమేష్,, చుంచ సారయ్య, సిద్దబోయిన కిషోర్,ఈసం రంగారావు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతను సరదాగా తీసుకోవద్దు..

**-చిన్న నిరక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుంది**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత ప్రతుల ఆవిష్కరణ**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన రోడ్డు భద్రత మహోత్సవాల వాల్ పోస్టర్, కరపత్రికలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఐడిఓసీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. రోడ్డు భద్రతను సరదాగా తీసుకోవద్దని, చిన్న నిరక్ష ్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ముఖ్యంగా అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అవుతున్నాయని పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, రహదారి సంకేతాల పాటన వంటి భద్రతా నియమాలను అనుసరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి మాసం మొత్తాన్ని జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తోందని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఓ సంధాని మహ్మద్, ఎస్పైజ్ ఈఎస్ శ్రీనివాస్, ఇరిగేషన్ ఈ ఈ ప్రసాద్, ఉద్యాన అధికారి సునీల్, యువజన సర్వీసులు శాఖ అధికారి రఘు, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతన్నల కన్నీటి గాద

**-ఆర్థిక ఇబ్బందుల్లో కౌలు రైతుల జీవితాలు**

**-పంట ఎదుగుదల సమయంలో కుంగిపోతున్న మిర్చితోట**

**-నాసిరకం విత్తనాలతో బెంభేలెత్తుతున్న రైతులు**



**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా మిర్చి సాగు చేస్తున్న రైతులు మిర్చి తోట ఎదుగుదల సమయంలో పంట కుంగిపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతుల పరిస్థితి మరీ దయనీయంగా తయారైంది. కౌలు రైతులు సాగుభూమిని కౌలుకు తీసుకొని అందులో మిర్చి తోట వేయగా నాసిరక విత్తనాలు కావడంతో పంట ఎదుగుదల లేకుండా పోతుందని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులు ఎన్నో ఆశలతో మిర్చిపంట సాగు చేస్తే పంట సరైన రీతిలో ఎదుగుదల లేక పండకపోవడంతో రైతులు కన్నీటి పర్యాంతం అవుతున్నారు. అప్పులు తీసుకొచ్చి పెట్టుబడి పెట్టామని తీరా ఇప్పుడు పెట్టుబడి కూడా వచ్చే అవకాశాలు లేవని తద్వారా ఇటు ఆర్థికంగా, అటు శారీరకంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు తీవ్రస్థాయిలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నాసికరం విత్తనాలను అరికట్టి రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా అయ్యేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

**-కౌలు రైతు జయమ్మ:** మహబూబాబాద్ జిల్లాలోని చిన్నగూడూరు మండలకేంద్రానికి చెందిన కౌలు రైతు జయమ్మ తాను 4ఏకరాలు కౌలుకు తీసుకొని అందులో రెండు ఏకరాలు మిర్చితోట సాగుచేసింది. ఏకరానికి కౌలుకు రూ.15వేలు, విత్తనాలు, పంట పెట్టుబడి, కూలీలకు కలిపి మొత్తం సుమారు ఒక లక్ష వరకు పెట్టుబడి పెట్టినట్లు తెలిపారు. తీరా ఇప్పుడు పంట ఎదిగే సమయంలో ఎదుగకుండా మిర్చితోట కుంగిపోవడంతో ఏం చేయాలో అర్థంకావడం లేదని పంట ఇలాంగే ఉంటే పెట్టుబడి కూడా రాదని కౌలురైతు ఆవేదన వ్యక్తం చేశారు. సంబందిత వ్యవసాయ అధికారులు నాసిరకం విత్తనాలను అరికట్టి రైతులకు తగు న్యాయం చేయాలని కోరారు. ఇప్పటి వరకు రెండు లక్షలు అప్పులు చేసి పెట్టుబడి పెట్టామని పెట్టుబడి కూడా వచ్చే అవకాశం లేదని చేసిన అప్పులు తీర్చలేక మరల అప్పులు చేసి జీవితాంతం అప్పులు ఊబిలోనే కూరుకపోతున్నామంటున్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# ఫుల్ తాగేశారు...!

**నూతన సంవత్సర వేడుకల్లో భూపాలపల్లి, ములుగు జిల్లాలో రికార్డ్ స్థాయిలో లిక్కర్ సెల్స్**

**డిసెంబర్ 31న ఒక్కరోజే. రూ.7కోట్ల లిక్కర్ సెల్స్**

**డిసెంబర్ నెలలో రూ.80 కోట్ల మందు తాగేసిన మందుబాబులు**

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, జనవరి 1**ః

నూతన సంవత్సర వేడుకలు ఎప్పటిలాగే ప్రభుత్వంకు కాసుల పంట పండించాయి. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలో డిసెంబర్ 31వ తేదిన ఒక్కరోజే రూ.7 కోట్ల విలువైన మద్యంను మందుబాబులు తాగేశారు. డిసెంబర్ నెల మొత్తంలో రెండు జిల్లాల్లోని 59 వైన్స్ షాపుల్లో రూ. 80కోట్ల లిక్కర్ సెల్స్ జరిగినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. 2024 డిసెంబర్‌తో పోలిస్తే 2025 డిసెంబర్ నెలలో 40శాతం ఎక్కువగా మద్యం అమ్మకాలు జరిగాయి. 2024 డిసెంబర్‌లో రూ. 57కోట్ల విలువైన 58వేల లిక్కర్, 73వేల బీర్ల కేసులా అమ్మకాలు జరిగినట్లు సమాచారం. 2025 డిసెంబర్‌లో రూ. 80కోట్ల విలువైన 79 వేల లిక్కర్,70వేల బీర్ల కేసులా అమ్మకాలు జరిగాయి. లిక్కర్ సెల్స్ పెరగడంతో పాటు డ్రంకన్ డ్రైవ్ కేసులు కుడా అదే స్థాయిలో నమోదైనట్లు సమాచారం.

## రోడ్‌భద్రత నియామాలు తప్పక పాటించాలి

**- భద్రత మాసోత్సవాల్లో అవగాహన కల్పించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామటౌన్, జనవరి 1 ప్రభాతవార్త :**



ఈ నెలలో జరిగే జాతీయ రహదారి భద్రత మాసోత్స వాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్స వాల సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన పోస్టర్‌ని గురువారం తన ఛాంబర్‌లో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి 31వ తేదీవరకు అన్ని పాఠశాలల్లో రోడ్ సేఫ్టీ కార్యకలాపాలు నిర్వహించాలన్నారు.ప్రతీరోజు ఉదయం ప్రార్థన సమయంలో విద్యార్థులచే రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించాలన్నారు.ఎంఈఓలు, సీహెచ్ఎంఎస్, సీఆర్‌పీఎస్ వారి పాఠశాల సందర్శనలో ఈ ప్రత్యేక కార్యక్రమాలను పరిశీలించాలన్నారు.పాఠశాల స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమాల డిజిటల్ డాక్యుమెంటేషన్‌ను రూపొందించి వాట్సప్ ద్వారా జిల్లా కార్యాలయానికి పంపాలన్నారు. రోడ్ ప్రమాదాలను నివారించెందుకు నిబంధనల విషయంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు.కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి, డ్రైవింగ్ లైసెన్స్ పొందిన ప్రతివారికి రోడ్డు భద్రత నిబంధనలను తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## టీఎన్‌జీఓ క్యాలండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

**భూపాలపల్లి, జనవరి01, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీఎన్‌జీవో క్యాలండర్‌ను గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలోని ఐడిఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీఎన్‌జీవో జిల్లా అద్యక్షుడు బూరుగు రవికుమార్ ఆద్వర్యంలో నూతన సంవత్సర క్యాలండర్‌ను విడుదల చేసి ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అద్యక్షులు సురేందర్‌రెడ్డి, కోశాధికారి అన్వర్‌బేగ్, వైస్ ప్రసిడెంట్ మురళీధర్‌రెడ్డి, రాజుకుమార్, కేంద్ర సంఘం సహా అద్యక్షులు షపీ సర్వార్, జ్ఞానేశ్వర్‌సింగ్, పట్టణ అద్యక్షులు అరుణ్‌కుమార్, సాంబశివరాఉ, ప్రవీణ్‌కుమార్, కిరణ్‌కుమార్, జామాలుద్దీన్, దేవేందర్, వంశీ, శ్రీధర్‌రెడ్డి, సతీష్, జయప్రద, రేణుక తదితరులు పాల్గోన్నారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాలు

**-కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్, ఎస్పి శబరీష్**



**మహబూబాబాద్ క్రైమ్,ప్రభాతవార్త:**

జనవరి 1, 2026నుండి జనవరి 31,2026వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్స వాలను పురస్కరించుకొని గురువారం జిల్లా కలెక్టరేట్‌లో సంబందిత పోస్టర్లను జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పి శబరీష్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రత మాసోత్స వాల్లో భాగంగా పాఠశాల కూడళ్లలో బ్యానర్లు, పోస్టర్‌లను అంటించడం, సీట్ బెల్టు గురించి అవగాహన కల్పించడం, హెల్మెట్ ధరించడం సంబందిత పాఠశాల, కళాశాల విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించడం, స్కూల్ బస్సుల భద్రతను పరీక్షించడం, వేగ నియంత్రణపై తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అధిక లోడు, అధిక ప్రయాణికులతో వెళ్తున్న వాహనాలను తనిఖీ చేయడం, రోడ్డు భద్రతపై వ్యాస రచన పోటీలు, ముగ్గుల పోటీలు, పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తామన్నారు. పాఠశాలల్లో వర్క్‌షాప్స్, నాటకాల ద్వారా అవగాహన కల్పించడం, సైకిల్ ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా రవాణా భద్రత, వాటికి సంబందించిన ఆప్స్ గురించి, భారీ వహనాల తనిఖీలు, అత్యవసర ప్రమాదాలకు వైద్య శాఖ ప్రతిస్పందించడం, రెడ్‌క్రాస్ వారిని భాగస్వాములనం చేయడం, మీడియా ద్వారా ఈ నెల 25నుండి 31వరకు అవగాహన కల్పించడం తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. భద్రతా మాసోత్సవ చివరి రోజు ఈ నెల 31న అధికారులను, వాలంటీర్లను, పాఠశాలలకు, డ్రైవర్లకు అవార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆర్టివో జైపాల్‌రెడ్డి, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు సాయిచరణ్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# అభివృద్ధిలో జిల్లాను ఆదర్శంగా నిలుపుదాం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-పూల బోకేలు వద్దు.. పుస్తకాలే ముద్దు...**

**-ఆదర్శంగా నిలిచిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

జిల్లా అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలంటే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారులు, నాలుగో తరగతి సిబ్బంది, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అధికారి స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని ఆయన స్పష్టం చేశారు.నూతన సంవత్సర శుభాకాంక్షల సందర్భంగా బొకేలు, పుష్పగుచ్ఛాలకన్నా విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, పరీక్ష ప్యాడ్లు అందించాలన్న తన పిలుపుకు స్పందించిన వారందరినీ కలెక్టర్ అభినందించారు. ఈ ఆలోచన సామాజిక బాధ్యతను ప్రతిబింబించడమే కాకుండా విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడుతుందని తెలిపారు.సంకల్పం, సేవాభావం, సమన్వయం ఇవే మన జిల్లా పురోగతికి మూలస్తంభాలని పేర్కొంటూ, నూతన సంవత్సరం జిల్లా అభివృద్ధికి మైలురాయిగా నిలవాలని ఆకాంక్షి ంచారు.

## సురక్షితంగా డ్రైవింగ్ చేయండి ప్రమాదాలు నివారించండి

**జనవరి 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:సురక్షి తంగా డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాల నివారించాలని జిల్లా రవాణా శాఖ అధికారి వేణుగోపాల్ అన్నారు. గురువారం హనుమకొండ డిపోలో ఏర్పాటుచేసిన జాతీయ భద్రత వారోత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సడక్ సురక్ష జీవన్ రక్ష అనే కార్యక్రమాల లో భాగంగా జాతీయ భద్రత దినోత్సవాలు జనవరి 1 2026 నుండి 31 జనవరి 2026 వరకు జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా గురువారం డిటిఓ వేణుగోపాల్ హనుమకొండ డిపోలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆర్టీసీ డ్రైవర్లు బస్సులు నడిపేటప్పుడు జాగ్రత్తగా నడపాలని, రోడ్డు మధ్యలో ఆపరాదని, రోడ్డుకి ఎడమ ప్రక్క నిర్దేశించిన బస్ స్టాప్ లోనే బస్సు ను ఆపాలని, అతివేగం గా బస్సు నడపవద్దని, ప్రమాదాలు నివారించడానికి ప్రయాణికులను సురక్షి తంగా గమ్యస్థానం చేర్చడానికి మంచి ఆలోచనలతో విధులు నిర్వహించాలని, తద్వారా ప్రమాదాలు తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథి ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి. విజయభాను పాల్గొని మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లు భద్రత వారోత్సవాల సందర్భంగా సురక్షి త నియమాలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని, విధులు నిర్వహించేటప్పుడు ఎటువంటి ఒత్తిడికి లోను కావద్దని, ఏవైనా సమ స్యలు ఉంటే ఇంటి వద్ద వదిలి వేయాలని, మీకు సహాయకంగా సేఫ్టీ వార్డెన్ లను నియమించామని మరియు ఆరోగ్యపరంగా ఎటువంటి ఇబ్బందులు వున్నా సేఫ్టీ వార్డెన్ లకు తెలియజేయాలని, సేఫ్టీ వార్డెన్ ల సూచనలు పాటిస్తూ ఆరోగ్యకరంగా విధులు నిర్వహించాలని, చెడు అలవాట్లు ఏమైనా ఉంటే వెంటనే మానివేయాలని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని, ఎవరైనా సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని, కాబట్టి సురక్షి తంగా డ్రైవింగ్ చేస్తూ ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేర్చి ఆర్టీసీకి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ తో పాటు అసిస్టెంట్ మేనేజర్ నజియా బేగం, ఎం వి ఐ రమేష్ రాథోడ్, ఏ ఎం వి ఐ శ్రావ్య, డ్రైవర్లు, కండక్టర్లు, ఏడీసీలు, కంట్రోలర్లు, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు చేయకుండా ఉన్న ఉత్తమ డ్రైవర్లను డి టి ఓ వేణుగోపాల్ ఘనంగా సన్మానించారు.



## కేటీఆర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాకేష్ రెడ్డి

**జనవరి 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ఆంగ్ల నూతన సంవత్సర శుభసందర్భంగా బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వ్యక్తిగతంగా, రాజకీయంగా ఈ ఏడాది మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచడం జరిగింది. 2026 సంవత్సరం రాజకీయంగా బీఆర్ఎస్ పార్టీకి, అధినేత కేసీఆర్ కి అత్యంత అనుకూలించే ఏడాది అవుతుంది అనటంలో ఎంటువంటి సందేశం లేదు అని అన్నారు. ఈ సందర్భంగా 2026 అంటే 2....సంవత్సరాలు



వృథావీ.....సంక్షేమం2.....లక్షల ఉద్యోగాలు ఏవీ6.....గ్యారంటీలు ఎక్కడ.....? అన్నట్టు తయారయింది, ఇదే ఈ ఏడాది భారత రాష్ట్ర సమితి నినాదం అవుతుందని రాకేష్ రెడ్డి అన్నారు.

## నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

**చౌటుప్పల్ జనవరి 1 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలంలోని రెండు మల్కాపురం శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను గురువారం దేవాలయం కార్యనిర్వాహణ అధికారి సల్వాది మోహన్ బాబు, చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో చౌటుప్పల్ పట్టణంలోని ట్రినిటీ స్కూల్ కె వి బి కృష్ణారావు, పాఠశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్ ఉజ్జిని మంజుల, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా దేవస్థానమునకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అధ్యక్షుడుగా మోహనా చారి ప్రమాణ స్వీకారం

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 1:**



హాలియా మున్సిపాలిటీలోని శ్రీ శ్రీ గోవింద మాంబ దేవి సమేత శ్రీ శివ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ అధ్యక్షులుగా చిన్నోజు మోహన చారి గురువారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కార్పెంటర్ యూనియన్ అధ్యక్షులు కాశోజు ఎల్లయ్య చారి, గోల్డ్ షాప్ అధ్యక్షులు కటకం మురళి చారి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపిన ఐలయ్య యాదవ్

**మస్తాన్ నారాయణపురం, జనవరి 1 ప్రభాతవార్త,**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కల ఐలయ్య యాదవ్ నూతన సంవత్సరం సందర్భంగా గురువారం రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర మహిళా అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణితో కలిసి పూలబొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రానున్న స్థానిక ఎన్నికల్లో మరోసారి కాంగ్రెస్ ప్రభంజనం మోగించాలని, జడ్పీటిసి, ఎంపిటిసి లను కైవసం చేసుకోవాలని సీఎం వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు నెట్టు శ్రీకాంత్, కరంతో తు గోపి ఉన్నారు.

## గవర్నర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దుశర్ల



**మోతె,జనవరి 1, ప్రభాతవార్త..**

.తెలంగాణ గవర్నర్ విష్ణు దేవ్ వర్మకు గురువారం హైదరాబాద్ లోని లోక్ భవన్ లో మోతె మండలం లోని రాఘవ పురం గ్రామానికి చెందిన జల సాధన సమితి జాతీయ అధ్యక్షులు దుశర్ల సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన సంవత్సరం రాష్ట్ర ప్రజలకు శాంతి, సమృద్ధి, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ప్రజాహిత కార్యక్రమాలకు గవర్నర్ అందిస్తున్న మార్గనిర్దేశం రాష్ట్ర పురోగతికి దోహదపడుతుందని తెలిపారు.

## ఈరసరపు యాదగిరి గౌడ్ సేవలు ఎనలేనివి

**గుండాల, జనవరి 1 ప్రభాతవార్త:**



గుండాల మండల కేంద్రంలోని వాసవి గార్డెన్లో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సోదరుడు బీర్ల శంకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా బీర్ల శంకర్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి ఈరసరపు యాదగిరి గౌడ్ చేసిన సేవలు ఎనలేనివని ప్రశంసించారు. బీర్ల ఐలయ్యకు ఇద్దరు సోదరులు మాత్రమే కాకుండా, మూడవ సోదరుడిగా యాదగిరి గౌడ్ ఉన్నారని టూ ఆయనతో ఉన్న అనుబంధాన్ని వివరించారు. గుండాల మండల ముద్దుబిడ్డగా గుర్తింపు పొందిన యాదగిరి గౌడ్, గత 25 సంవత్సరాలుగా బీర్ల ఫౌండేషన్ ద్వారా ప్రజలకు అనేక సేవలు అందించారని తెలిపారు.పార్టీ కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు యాదగిరి గౌడ్ అని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గుండాల, మోటకొండూర్, ఆలేరు మండలాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు యాదగిరి గౌడ్ను గజమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ధ్యాప కృష్ణారెడ్డి, హజ్ కమిటీ నాయకులు ఎండి షరుఫుద్దీన్, సిరాజుద్దీన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలూరు రాంరెడ్డి, గుండాల గ్రామ సర్పంచ్ దేవన బోయిన ఐలయ్య, ఉపసర్పంచ్ ఆవుల ప్రసాద్, రామారం సర్పంచ్ మచ్చ నాగిరెడ్డి, మర్రిపడిగా సర్పంచ్ గూడెపు కుమార్, గంగాపురం సర్పంచ్ ఖాళీ మంజుల ఆంజనేయులు, సూనెగూడెం సర్పంచ్ మద్దెపురం కొండమ్మ పరశురాములు, బండ కొత్తపల్లి సర్పంచ్ గద్వాల ఉపేందర్, వస్తా కొండూరు సర్పంచ్ లింగాల అనిల్ కుమార్, కొమ్మాయిపల్లి సర్పంచ్ తాండ్ర నారాయణస్వామి, మండల పార్టీ నాయకులు వెల్లంకి సోమిరెడ్డి, సింగారం ఉప్పలయ్య, పొడిశెట్టి వెంకన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు..